E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు  జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA  సంపుటి : 01  సంచిక : 139 సోమవారం, ఏప్రిల్ 27, 2026  ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్  పేజీలు: 08  వెల :05/-

## మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ కానుక..
## ప్రతీ నియోజకవర్గం నుంచి ..

హైదరాబాద్ :రాష్ట్రంలోని మహిళలకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. మహిళాసాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే మహిళలకు అనేక పథకాలను అందించింది రేవంత్ సర్కార్. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో కీలక ముందడుగు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గంలోని మహిళలకు అద్దిరిపోయే వార్త తెలిపింది. రాష్ట్రంలో బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ప్రతీ నియోజకవర్గం నుంచి 1000 మందికి ఈ కుట్టుమిషన్లు ప్రభుత్వం అందజేయనుంది.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలకు గుడ్ న్యూస్ తెలిపింది. రాష్ట్రంలోని మహిళల కోసం ఆరు గ్యారంటీల్లో అనేక పథకాలను ప్రకటించడంతో పాటుగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు



తీసుకుంటోంది. తాజాగా మహిళలను మరో భారీ కానుక ప్రకటించింది రేవంత్ సర్కార్. రాష్ట్రంలోని బీసీ మహిళలకు ప్రయోజనం చేకూరే విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గానికి 1000 మంది చొప్పున రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టుమిషన్లను పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది.ఇదే విషయంపై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గం నుంచి 1000 మంది అర్హులైన మహిళలకు ఈ కుట్టుమిషన్లు ప్రభుత్వం అందజేయనుందని ప్రకటించారు. ఈ మేరకు త్వరలోనే దరఖాస్తులను స్వీకరించి, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అత్యంత పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. మహిళలకు 100శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టుమిషన్లు ఇస్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం వెల్లడిస్తుందని తెలిపారు.ఇక రాష్ట్రంలోని మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిందని ఇటీవల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. త్వరలోనే మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా సంఘ సభ్యుల్లో ఎవరూ నిరక్షరాస్యులుగా మిగలకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

## టీఎంసీ అహంకారం
## మొదటి విడతలోనే ముక్కలైంది

: నరేంద్ర మోదీ



బంగావ్: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి పూర్తి అనుకూల పవనాలు వీస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తొలి విడత పోలింగ్‌లో భారీ ఓటింగ్‌తో టీఎంసీకి గట్టి దెబ్బ తగిలిందని, తుది విడత ముగిసేసరికి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పశ్చిమబెంగాల్‌లోని బంగావ్‌లో ఆదివారంనాడు జరిగిన భారీ ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'తొలి విడత పోలింగ్‌లో టీఎంసీ అహంకారం ముక్కలైంది. రెండో దశలో బీజేపీకి కీలక విజయం దక్కనుంది' అని చెప్పారు.టీఎంసీ హయాంలో చిన్నస్థాయి నేతలు, గూండాలు సైతం అధికారం తమదే అన్నట్టు వ్యవహరించడంతో పాలన గాడితప్పిందని, జవాబుదారీతనం లోపించిందని మోదీ విమర్శించారు. 'మా, మాటీ, మానుష్' నినాదంతో టీఎంసీ ఎంతోకాలం నమ్మించలేదని, ఈ మూడు విషయాల్లోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. తల్లులు అనేక బాధలకు గురయితే, భూములు దుర్వినియోగమయ్యాయని, ప్రజలు గత్యంతరం లేక వలసబాటలు పట్టారని విమర్శించారు.రైతుల సంక్షేమానికి బీజేపీ అధిక ప్రాధాన్యం ఇస్తోందని, రైతులు, కూలీల ఆందోళనలను తాము అర్థం చేసుకున్నామని చెప్పారు.

### రేపు ప్రతి ఊళ్లో పార్టీ జెండా ఎగురవేయండి..
## బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు



హైదరాబాద్ : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్క రించుకుని ప్రతి గ్రామం, పట్టణం, నియో జకవర్గం, జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులతో కేటీఆర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. రేపు (ఏప్రిల్ 27న) తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరుగు తుందని తెలిపారు.ఇటీవల జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించిన నేపథ్యంలో, ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ ఆదేశాల మేరకు ఈసారి ప్లీనరీని కేవలం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికే పరిమితం చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లకు మాత్రమే ఆహ్వానం ఉందని పార్టీ స్పష్టం చేసింది.తెలంగాణ భవన్‌లో పరిమిత సంఖ్యలోనే ప్రవేశం ఉంటుందని, ఆహ్వానం ఉన్న వారు మాత్రమే హాజరుకావాలని, మిగిలిన నాయకులు, కార్యకర్తలు తమ తమ నియోజకవర్గాల్లోనే ఉండి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ కోరారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామం, మండలం, పట్టణం, పిలుపునిచ్చారు.

## జనగణన వల్ల ప్రభుత్వ పథకాలు నిలిచిపోవు:

మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 26: జనగణన స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యుమరేషన్) చేసుకోవాలని తెలంగాణ ప్రజలకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో జనగణనలో భాగంగా దిల్ కుశ గెస్ట్ హౌస్‌లో అధికారుల సమక్షంలో మంత్రి కిషన్ రెడ్డి స్వీయ నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి అధికారిక జనాభా గణన ఇది. రాష్ట్రాభివృద్ధి కోసం రూపొందించే ప్రణాళికలకు ఇది పునాది కానుంది. ప్రధానమంత్రి మోదీ అన్నట్లు "మదర్ ఆఫ్ డెమోక్రసీ"లో భాగస్వామ్యం కావడం అంటే, దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రక్రియలో ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించడమే. ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు మే 10వ తేదీ వరకు అవకాశం కల్పించడం గొప్ప పరిణామం.
ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా, సమయాన్ని ఆదా



చేస్తుంది. ?చాలామంది తమ వివరాలు ఇస్తే ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయేమో అని ఆందోళన చెందుతుంటారు. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ?మీరు ఇచ్చే వివరాల వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బందులు కలగవు. ?జనాభా లెక్కల్లో వివరాలు ఇవ్వడం వల్ల సంక్షేమ పథకాల దూరం కావు. ఇది కేవలం గణాంకాల కోసం మాత్రమే. ?జనాభా లెక్కలు కేవలం తలల లెక్క కాదు.. అవి దేశ భవిష్యత్తుకు దిక్సూచీ. ?పథకాల రూపకల్పనకు ఏ ప్రాంతంలో ప్రజల అవసరాలు ఎలా ఉన్నాయి? సామాజిక, ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయి? అనే అంశాల ఆధారంగానే కొత్త పథకాలు రూపొందిస్తారు.వాటికీ ఈ గణన ఉపయోగపడుతుంది. ?జనాభా నిష్పత్తిని బట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కేటాయింపు చేపడతాయి. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం తన సత్తా, అవసరాలను చాటుకోవడానికి ఈ ఖచ్చితమైన గణాంకాలు అవసరం. ?దీనిని ఒక 'పండుగలా' భావించి ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలి. ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా, తమ ప్రాంత అభివృద్ధికి తామే పరోక్షంగా సహకరించినట్లు అవుతుంది. అధికారులు అడిగే వివరాలను నిర్భయంగా జవాబు చెప్పండి. తద్వారా రాబోయే పదేళ్ల అభివృద్ధిలో మీరు కూడా భాగస్వాములు కావాలని ప్రజలకు' కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## సైబర్ భద్రత విషయంలో అత్యంత
# అప్రమత్తంగా ఉండాలి..



ముంబై: సెబీతో పాటు దేశీయ ఆర్థిక సేవల రంగ నియంత్రణ సంస్థలన్నీ సైబర్ భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కోరారు. అమెరికాకు చెందిన కృత్రిమ మేధ (ఏఐ) కంపెనీ ఆంత్రోపిక్ అభివృద్ధి చేసిన అత్యాధునిక ఏఐ మోడల్ 'క్లాడ్ మిథోస్'పై ప్రపంచ ఆర్థిక రంగం లో ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మిథోస్ పేరును ప్రస్తావించకుండానే, కొన్ని ఏఐ సాధనాలు సైబర్ దాడులను వేగవంతం చేశాయని, అనుకూలంగా మార్చాయని మంత్రి అన్నారు. గుర్తించడానికి సాధ్యం కాని వ్యూహాలతో దాడి చేసే సామర్థ్యాలను అవి కలిగి ఉన్నాయన్నారు. దాడులకు ఉపయోగించే సాంకేతిక సాధనాలు వేగంగా పుట్టుకొస్తున్న నేపథ్యంలో వాటిని అడ్డుకోగలిగే టూల్స్‌ను మరింత వేగంగా సృష్టించాల్సిన అవసరం ఉందని ముంబైలో శనివారం జరిగిన సెబీ 38వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో మంత్రి అనాన్రు.ఏంటీ క్లాడ్ మిథోస్: ఇది అత్యాధునిక హ్యాకింగ్ సామర్థ్యాలు కలిగిన ఏఐ మోడల్. దీన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురాబోమని.. మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్, యాపిల్, ఎన్‌విడియా, జేపీ మోర్గాన్ వంటి ఎంపిక చేసిన 40 దిగ్గజ సంస్థలు తమ సైబర్ భద్రత స్థాయిని పరీక్షించుకునేందుకు మాత్రమే యాక్సెస్ కల్పిస్తామని ఆంత్రోపిక్ ఇప్పటికే ప్రకటించింది. అయితే, కొందరు అనధికార వ్యక్తులు మిథోస్ యాక్సెస్ పొందినట్లు వార్తలు వచ్చిన భయపడుతున్నాయి.

## కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ లేదు..
### బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు

: హరీశ్‌రావు



హైదరాబాద్ :రాష్ట్ర ప్రజలకు హరీశ్‌రావు బీఆర్ఎస్ రజ తోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 వసంతాలు పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావంతోనే తెల ంగాణ కల సాకారమైందని అన్నారు. కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ లేదు.. బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని అభిప్రా యపడ్డారు. నాలుగు కోట్ల మంది ప్రజలకు ఏకతాటి మీదకు తెచ్చిన మహానా యకుడు కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుతో దశాబ్దాల తెలంగాణ కల సాకారమైందని అన్నారు. ఇవాళ రాష్ట్ర ప్రజలు ఆత్మగౌరవంతో సంతోషంగా బతుకుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజల్లో గొప్ప ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని పేర్కొన్నారు. రాష్ట్రం 33 జిల్లాలుగా ఏర్పడిందన్నా.. సిద్దిపేట జిల్లాగా మారిందన్నా కేసీఆర్ కృషే కారణమని స్పష్టం చేశారు.

## వెంటాడుతున్న మృత్యువు!
### ట్రంప్‌పై జరిగిన 5 భయంకర దాడులు!



అమెరికా : అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి తూటాల గర్జన వినిపించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యంగా జరిగినట్లు భావిస్తున్న కాల్పుల ఘటన అంతర్జాతీయంగా సంచలనం సృష్టించింది. వాషింగ్టన్ డీసీలోని హిల్‌టన్ హోటల్‌లో వైట్‌హౌస్ కరెస్పాండెంట్స్ డిన్నర్ అత్యంత వైభ వంగా జరుగుతుండగా.. ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించడంతో అక్కడ ఉన్నవారంతా భయభ్రాంతులకు గురయ్యారు.కాల్పుల శబ్దం వినిపించగానే అధ్యక్షుడి రక్షణ విభాగం (సీక్రెట్ సర్వీస్) మెరుపు వేగంతో స్పందించింది. వేదికపై ఉన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్, ఉపరాష్ట్రపతి జేడీ వాన్స్‌లను రక్షణ కవచంలా చుట్టుముట్టి వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ అనూహ్య ఘటనతో ప్రతిష్ఠాత్మక డిన్నర్ కార్యక్రమం అర్ధాంతరంగా నిలిచిపోయింది.హంతక ముఠాల దాడులు కొత్తేమీ కాదు: ట్రంప్‌ఘటన జరిగిన కొద్దిసేపటికే వైట్‌హౌస్ ప్రెస్ బ్రీఫింగ్ రూమ్ నుంచి ట్రంప్ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గత స్మృతులను గుర్తు చేసుకుంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన రిపబ్లిక్‌పై హంతకులు దాడికి ప్రయత్నించడం గత రెండేళ్లలో ఇది మొదటిసారి కాదు. కానీ ఇలాంటి క్లిష్ట సమయంలో అందరూ ఏకమవ్వడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. భయానక వాతావరణంలోనూ ప్రశంసించారు.

## రేపటికల్లా ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించకూడదు

: సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి :ఏపీలో పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డుల ప్రదర్శన నేపథ్యంలో అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రేపటికల్లా రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ సరఫరా పెరగాలని సీఎం అన్నారు. ప్రజలు ఇబ్బం దులు పడకుండా చర్యలు తీసుకోండని అధికారులకు సూచనలు చేశారు. అలాగే పెట్రోల్ బంకులకు క్రెడిట్ ఆప్షన్ ఎందుకు ఇవ్వ డం లేదని హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ ప్రతినిధులను నిలదీశారు. ఇంధన విషయంలో ప్రజలు, ప్రభుత్వాన్ని ఇబ్బందిపెడితే అనుమతుల విషయంలో పునరా లోచించాల్సి వస్తుందని సీఎం చంద్రబాబు హెచ్చ రించారు. తనకు నివేదికలు వద్దని, రేపటిలోగా ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించవద్దని తెలిపారు.అలాగే ఏపీలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరత సమస్యను పరిష్కరించేందుకు టాస్క్ ఫోర్స్, కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రైవేట్ ఆపరేటర్లు కూడా సప్లయ్ నిలిపివేయడంతో సమస్య తీవ్రమైందని కలెక్టర్లు ఈ మేరకు సీఎంకు వివరించారు. రాష్ట్రంలోని ప్రతీ బంక్ వద్ద రెవెన్యూ, పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే బ్లాక్ లో అమ్మకాలు






జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తెల్లారేసరికి ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించకూడదని సీఎం చంద్రబాబు ఆదేశాల్లో పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలకుండా క్రెడిట్ సమ స్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు పార్వతీపురం, శ్రీకా కుళం, కోనసీమ జిల్లా కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు తాజాగా టెలీ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. మూడు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ సరఫరాపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష జరిపారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బంకుల్లో నిల్వలు, డిమాండ్ పరిస్థితిపై సమీక్షలో సమగ్రంగా చర్చలు జరిపారు. అలాగే బంకుల పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

## మే డే వేడుకలను జయప్రదం చేయండి

**- వేడుకలను సంఘటితంగా నిర్వహించి కార్మికుల ఐక్యతను ప్రదర్శించాలి..**

**- కార్మికుల పక్షపాతి,మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్ పిలుపు**

తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.



కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలిచే ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) ఉత్సవాలను జయప్రదం చేయాలని కార్మికుల పక్షపాతి,మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్ పిలుపునిచ్చారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మేడే అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని ఇది ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీక అని అన్నారు.కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని, వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం అని అన్నారు.కార్మికులు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించగలరనే సందేశాన్ని సమాజానికి తెలిసే విధంగా మే డే వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా మే 1న మరిపెడ పట్టణ కేంద్రంలో మేడే వేడుకలను సంఘటితంగా నిర్వహించి ఐక్యతను ప్రదర్శించాలని కార్మికులకు సూచించారు.మేడే రోజు జెండా ఆవిష్కరణ, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కార్మికుల ఐక్యతను చాటాలన్నారు.భవిష్యత్ పోరాటాలకు బాటలు వేయడానికి గత స్మృతులు జ్ఞాపకాలు నెమరు వేసుకొని కార్మికులు చేసిన పోరాటాలను స్మరించుకొని జరుపుకునే మేడే వేడుకల్లోసంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ఐక్యంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాంలాల్ పిలుపునిచ్చారు

# తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా భూక్య చందు నాయక్ ఎన్నిక

తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 26

కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల 23, 24, 25 తేదీలలో జరిగిన తెలంగాణ రైతు సంఘం 3వ రాష్ట్ర మహాసభలు ఘనంగా ముగిశాయి. ఈ మహాసభల్లో భూక్య చందు నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా భూక్య చందు నాయక్ మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు చేపడతామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విత్తన సవరణ చట్టం, విద్యుత్ సవరణ చట్టం, మార్కెట్ చట్టం వంటి రైతులకు హానికరమైన నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలను కూడా రద్దు చేయాలని కోరారు.అలాగే పత్తిపై 50% దిగుమతి సుంకం విధించాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని, పంటల బీమా పథకాన్ని రైతులకు అనుకూలంగా మార్చాలని, దేశవ్యాప్తంగా రుణ విమోచన చట్టం తీసుకురావాలని ఆయన కోరారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు గిట్టుబాటు ధరలు నిర్ణయించాలని, రానున్న వానాకాలం సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు (యూరియా, డిఏపీ, కంపోస్ట్) అందుబాటులో




ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో దొడ్డిదారిలో ప్రవేశిస్తున్న బీటీ విత్తనాలపై వ్యవసాయ శాఖ పర్యవేక్షణ పెంచాలని, ప్రతి రైతు పత్తి సాగు వివరాలను నమోదు చేయాలని సూచించారు.భూక్య చందు నాయక్ జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం దుర్గ్య నాయక్ తండాకు చెందినవారు.లంబాడీ గిరిజన కుటుంబంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. 2011-2013 వరకు ఎస్‌ఎఫ్‌ఐ ఘనపూర్ డివిజన్ కార్యదర్శిగా, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.2014-2019 వరకు ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర తొలి అధ్యక్షుడిగా సేవలందించారు.2019-2022 వరకు తెలంగాణ గిరిజన సంఘం జనగామ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు.ప్రస్తుతం (2022 నుండి) తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా, సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సమాజ మార్పే లక్ష్యంగా పూర్తి కాలం కార్యకర్తగా సేవలందిస్తున్నారు.

## పదవిలోకి వచ్చినా ఆగని సేవ 15 ఏళ్లుగా సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్న సర్పంచ్ జున్ను కనుకయ్య



తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 26

వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం జమాల్ పురం సాధారణంగా రాజకీయ నాయకులు గ్రామాల్లో గెలిచి పదవిలోకి వచ్చేంతవరకు మాత్రమే ప్రజలకు సహాయ కార్యక్రమాలతో గ్రౌండ్ వర్క్ చేసి, ఆ తర్వాత పదవిలోకి రాగానే వ్యక్తిగత సహాయాలను మర్చిపోతుంటారు. కానీ జమాల్‌పురం సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ ఇందుకు భిన్నం. అని ప్రజలు చర్చించుకుంటున్నారు.గత పదిహేనేళ్లుగా ఉపసర్పంచ్‌గా ఉన్నప్పుడు, తర్వాత ఏ పదవి లేనప్పుడు, ప్రస్తుతం సర్పంచ్‌గా గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నో బాధ్యతల మధ్య కూడా తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

ఈ మధ్య గోపరాజు పుల్లమ్మ చనిపోగా, వారి కుమారుడు సాయిబాబుకు ఆర్థిక వితరణతో పాటు నిత్యావసర సరుకులు అందించారు. తన సహాయ కార్యక్రమాలకు ముగింపు ఉండదని ఈ సందర్భంగా సర్పంచ్ కనుకయ్య ప్రకటించారు.పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అండగా నిలవడమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.

# వరంగల్‌కు చెందిన జర్నలిస్ట్ రాంపెల్లి లింగమూర్తికి “పద్మ శ్రీ గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు--2026”



తెలుగు గళం న్యూస్ వరంగల్, ఏప్రిల్ 26

డిజిటల్ మీడియా, జర్నలిజం రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వరంగల్‌కు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ రాంపెల్లి లింగమూర్తి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు.ప్రయాగరాజ్‌లో జిత్రాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ప్రతిష్టాత్మకమైన “పద్మ శ్రీ గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు--2026”ను ప్రదానం చేశారు.దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డులు అందజేశారు.మీడియా రంగంలో లింగమూర్తి చేసిన కృషి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో చూపిన చురుకుదనం, నిష్పక్షపాత ధోరణితో వార్తలను ప్రజల ముందుకు తీసుకురావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆయనను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తూ విశ్వసనీయ జర్నలిస్టుగా గుర్తింపు పొందారు.ఎంబీఏ, ఎంసీజే, ఎంఎస్సీ (సైకాలజీ) వంటి ఉన్నత విద్యార్హతలతో పాటు కమ్యూనికేషన్, పబ్లిక్ రిలేషన్స్ రంగాల్లోనూ మంచి పట్టున్న లింగమూర్తి, తన వృత్తి జీవితంలో నిబద్ధతతో ముందుకు సాగుతున్నారు.ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడంలో ఆయన పాత్ర విశేషమైంది.ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ, “ఈ అవార్డు నా కృషికి లభించిన గుర్తింపు. భవిష్యత్తులో మరింత బాధ్యతతో, నిష్పక్షపాతంగా పనిచేసి సమాజానికి సేవ చేయడం నా లక్ష్యం” అని పేర్కొన్నారు.ఆయనకు ఈ గౌరవం దక్కిన నేపథ్యంలో స్నేహితులు, సహచర జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తికి జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు రావడం జిల్లాకు గర్వకారణంగా మారింది.

# పార్టీ బలోపేతానికి శ్రేణులు కట్టుబడి పనిచేయాలని రాజయ్య పిలుపు

స్టేషన్ ఘనపూర్ ఏప్రిల్ 26(తెలుగుగళం) న్యూస్

డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరువకుండా, ప్రజలు అప్పగించిన ప్రతిపక్ష బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ రజతోత్సవాల ముగింపు సందర్భంగా మాట్లాడుతూ, దాదాపు 14 సంవత్సరాలపాటు సాగిన ఉద్యమం, అనంతరం 10 సంవత్సరాలపాటు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన విషయాలను గుర్తుచేశారు. రేపటి నుంచి తెలంగాణ 26వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఉద్యమకారులు, అభిమానులు మరింత చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు పార్టీ పునర్నిర్మాణం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయకపోతే ఎక్కడికక్కడ నిలదీయాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేపట్టాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు పోరాటం చేస్తోందని తెలిపారు. రైతన్న కోసం నిర్వహించిన ‘రాజన్న పాదయాత్ర’ను ప్రస్తావిస్తూ, వేలేరు మండల కేంద్రం నుంచి మల్లన్నగండి రిజర్వాయర్ వరకు 29 కిలోమీటర్ల పాదయాత్ర



చేపట్టిన ఘటనను గుర్తుచేసుకున్నారు. ఆ రోజు రాత్రి వరకు సాగిన ఆ యాత్ర జీవితంలో మరిచిపోలేని అనుభవమని చెప్పారు.తెలంగాణ ఉద్యమ సమయంలో చూపిన ఐక్యతను మరోసారి ప్రదర్శిస్తూ,. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీమండల కన్వీనర్ తోట సురేందర్,ఐదో వర్డ్ కౌన్సిలర్ చల్లా రమ్య రఘు రెడ్డి , ఎనిమిదో వార్డ్ వార్డ్ కౌన్సిలర్ పొన్న రాజేష్ ,నాలుగో వార్డ్ కౌన్సిలర్ బూర్ల రాజేష్ కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## చౌటపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**- చౌటపల్లి సర్పంచ్ మట్టపల్లి వెంకటేశ్వర్ రావు**



తెలుగు గళం న్యూస్,పర్వతగిరి/ ఏప్రిల్ 26

వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామంలో మొట్టమొదటగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మట్టపల్లి వెంకటేశ్వర్ రావు ప్రారంభించినారు.ముఖ్య అతిథితులు గా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతు యాసంగి సీజన్ కీ సంబందించిన వడ్లు ప్రభుత్వం కొనుగోలు చేయడమే కాకుండా సన్నవడ్ల కు 2389మద్దత్తు ధర ఇస్తూ 500రూపాయల బోనస్ కూడా ప్రభుత్వం రైతులకు 48గంటలలో వారి అకౌంట్ల ల లో జమచేయడంజరుగుతుంది కావున రైతులు అందరు మీకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లలో అమ్ముకొని దళారుల చేత మోసపోకుండా ఉండాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నారం, మూడెత్తుల తండా సర్పంచ్ లు గాడిపెల్లి మహేందర్,మూడు లకుపతి స్థానిక ఉప సర్పంచ్ పెసరు దర్గేష్, మాజీ ఎంపీటీసీ రాజబోయిన శ్రీనివాస్,లింగంపల్లి కుమార్ రావు,సీసీ గోలి కొమురయ్య సెంటర్ ఇంచార్జ్ అరుణ వివో అధ్యక్షురాలు హనుమకొండ సరిత హమాలీలు వివో గుర్రాల విజేందర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ,వివాహ మహోత్సవంలో పాల్గొన్న స్టేట్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**- మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు డమాజీ ఎంపీపీ మధుమతి- రవీందర్ రావు**





తెలుగు గళం న్యూస్, ఐనవోలు / ఏప్రిల్26

హన్మకొండ జిల్లా:అయినవోలు మండల కేంద్రంలో స్టేట్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు డమాజీ ఎంపీపీ మధుమతి- రవీందర్ రావు లు పంతిని గ్రామంలోని కంకర శ్రీనివాష్ గృహప్రవేశానికి హాజరై వరంగల్ లోని వినయ్ గార్డెన్స్ లో బండి రతన్ కుమార్ యాదవ్ ప్రథమ పుత్రుడు రాజు కస్తూరి మరియు వరంగల్ లోని ఎచ్ ఆర్ ఎస్ గార్డెన్ లోనరసింహుల గూడెం సంబంధించిన గడ్డం ఎలేంద్ర యాదగిరి కనిష్ట పుత్రుడు శశాంక్ గౌడ్ దీపిక వివాహానికి హాజరై ఆశీర్వదించినారు.ఈ కార్యక్రమంలలో గ్రామ ఉపసర్పంచ్ బరిగెల భాస్కర్ ,చందర్ రెడ్డి, కొత్తూరు సునీల్ ,సంపత్ రెడ్డి ,బుచ్చిరెడ్డి , గడ్డంరమేష్, రాజారెడ్డి ,శ్రీకాంత్ ,మురళి ప్రశాంత్ మాజీ సర్పంచ్ దయాకర్ పొన్నాల రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరుపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు.

- సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి.



**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 26**

జనగామ పట్టణానికి 21వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని జనగామ బస్టాండ్ చౌరస్తాలో మూడవ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి తో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈసందర్భంగా ఎంపీ దృష్టికి జనగామ జిల్లా కలెక్టర్ గా ఇటీవల కొత్తగా వచ్చిన సందీప్ కుమార్ ఝా జిల్లా ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరు వల్ల ప్రజలు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారని కలెక్టర్ ఆఫీసుకు వెళ్లాలంటే రాష్ట్ర రాజభవన్ కు పోయినంత తనిఖీలు జరుగుతున్నాయని భారీకేడ్లు వేసి కలెక్టర్ ఆఫీసు గేట్లు మూసివేసి సెక్యూరిటీ పోలీసు సిబ్బందితో ప్రజలను రాజకీయ పార్టీల నాయకులను ప్రజాసంఘాల కార్యకర్తలను తనిఖీలు నిర్వహించి వాహనాలు బయటపెట్టించి నిర్బంధ పద్ధతులు ప్రయోగిస్తున్నారని జనగామ కలెక్టర్ కార్యాలయం విసునూరు దొర గడి తలపించే విధంగా ఉందని వివరించారు.మైనింగ్ నిబంధనల పేరుతో చిన్న చిన్న ట్రాక్టర్ యజమానులను జెసిపిల యజమానులపై అపరాధ రుసుముల పేరు మీద లక్షలాది రూపాయలు జరిమానులు విధించి యజమానులను బంబే లెత్తిస్తున్నారు. అలాగే ఇసుక మట్టి కావాలంటే ఇల్లు కట్టుకునేవారు గానీ ఇండ్ల అవసరాల కోసం కానీ లభించడం లేదని కలెక్టర్ నిబంధన వల్ల జిల్లా వ్యాప్తంగా వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు కూలీ పని చేసుకునేవారు పనులు కోల్పోతున్నారు.వాహనాల యజమానులు వాటి యొక్క రుణం కిస్తీలు కట్టలేని పరిస్థితి జిల్లాలో ఏర్పడిందన్నారు.జనగామ వ్యవసాయ మార్కెట్లో నెల రోజులుగా రైతుల ధాన్యాన్ని ఐకెపి కొనుగోలు చేయటం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినప్పటికిని పట్టించుకోవటం లేదని దిక్కుతో తోసని స్థితిలో ఉన్న రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు అమ్మకాలు జరిగే విధంగా చూడాలని కోరారు.కలెక్టర్ ఆఫీస్ పక్కన ఉన్న వనిత టీ స్టాల్ విజయ మిల్క్ డైరీ లను తొలగించుతుంటే ఆవిషయం తమ దృష్టికి తీసుకువస్తే తమరు వాటిని కొనసాగించండి అక్కడే అని లేక ఇచ్చినప్పటికిని కనీసం దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని మరి దుర్మార్గంగా వాటిని రాత్రికి రాత్రి తొలగించి ఎక్కడ వేశారో ఇప్పటివరకు బాధితులకు తెలియజేయలేదని తెలిపారు.అంతేకాకుండా కలెక్టర్ ఆఫీసులో వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు జిల్లా స్థాయి వారు కలెక్టర్ పద్ధతి వల్ల అవమా నాలకు గురవుతున్నారని చెప్పుకోలేక చెప్పుకుంటే ఏమవుతుందో అన్న భయంతో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారన్నారు.రాష్ట్రమంతటా ప్రజాపాలన పేరుతో ఉత్సాహంగా పరిపాలన కొనసాగుతా ఉంటే జనగామ జిల్లాలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రూల్ వల్ల ప్రభుత్వానికి ప్రజాపాలనకు వ్యతిరేకంగా జిల్లాలో పరిపాలన కలెక్టర్ చేస్తున్నాడు దీనివల్ల ప్రభుత్వానికి తీవ్రమైన బదనం ఏర్పడుతుందని తెలిపారు. ఈసం దర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ..సాయంకాలం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తో సమీక్ష సమావేశం ఉంది.తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలి

- బీఆర్ఎస్ 25వ వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పిలుపు



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/ఏప్రిల్ 26**

వరంగల్ జిల్లా:బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గులాబీ జెండాను ఎగరవేయాలని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఒక ప్రకటన విడుదల చేసినారు.నేడు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, నియోజకవర్గం లోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు ప్రతి గ్రామంలో,మండలంలో, పట్టణంలో,డివిజన్లు మరియు వార్డుల్లో గులాబీ జెండాను ఎగరవేసి పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు.పార్టీ కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ సంబరాలు జరుపుకోవాలని ఆరూరి రమేష్ సూచించారు.

# బీఆర్ఎస్ పార్ట్ 25వ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా మండలలో గ్రామాలలో జెండా ఆవిష్కరణ వేడుకలు

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు మండలలో గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణ



**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 26**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలి. బిఆర్ఎస్ అధినేత ఉ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రేపు అనగా (ఏప్రిల్ 27) వ తేదీ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రశీ లో ప్రతి గ్రామం ప్రతి తండాలో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులశీదరు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# హెచ్‌సిఎఫ్ మెగా మెడికల్ క్యాంప్‌లో ఉచిత సేవలు

క్యాంపును ప్రారంభించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్






**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ ఏప్రిల్ 26**

హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లోని వైఎస్సార్ పార్క్ సమీపంలోని జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ శిబిరంలో కంటి, డెంటల్, ఈఎన్‌టి, బీపీ-షుగర్ పరీక్షలు మరియు సాధారణ వైద్య సేవలను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని, ఇలాంటి మెడికల్ క్యాంపులు సమాజానికి మేలు చేస్తున్నాయని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెచ్‌సిఎఫ్ సంస్థను, కార్యకర్తలను ఆయన అభినందించారు.ఈ మెడికల్ క్యాంపులో సుమారు 292 మంది వివిధ బస్తీలకు చెందిన ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందారు.హీల్ హాస్పిటల్‌కు చెందిన జనరల్ డాక్టర్ లలితా శివజ్యోతి, ఈఎన్‌టి నిపుణురాలు డాక్టర్ అఖిల, డెంటల్ డాక్టర్లు ఆదిత్య సందీప్, గీతా రాణి, యూపీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సైదా కౌసర్ నజనీన్, ఆప్టమాలజిస్ట్ అనిల్ కుమార్ పాల్గొని సేవలు అందించారు.యూపీహెచ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 10 మంది వైద్య సిబ్బంది పాల్గొని రక్త పరీక్షలు, బీపీ-షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని హెచ్‌సిఎఫ్ స్థానిక నాయకులు శ్రీవల్లి, రాజమౌళి, రఘు ఆధ్వర్యంలో నిర్వహించగా, సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శులు వీరయ్య, పి.శ్రీనివాసరావు, నాగేష్, సంగీత, దుర్గ, అస్మిత, సుకుమార్, శ్రీరాములు, రమేష్, వేణు, స్వాతి, లత, సుజాత తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు ముఠా జయసింహా, వెంకటేష్, సాంబశివరావు, రజిని మరియు స్థానిక బస్తీ నాయకులు హాజరయ్యారు.

# జనగణనలో జిల్లా కలెక్టర్ ఆదర్శం:స్వయంగా స్వీయ నమోదు చేసుకున్న కలెక్టర్ రాహుల్ శర్మ



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణన డిజిటల్ నమోదు ప్రక్రియ జిల్లాలో ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తన నివాసంలో ఆన్‌లైన్ ద్వారా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' (స్వీయ నమోదు) విధానంలో స్వయంగా తన వివరాలను నమోదు చేసుకుని జిల్లా ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు కొనసాగే ఈ స్వీయ నమోదు ప్రక్రియను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, మన బాధ్యతను మనమే నిర్వర్తించినట్లు అవుతుందని పేర్కొన్నారు.మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరిస్తారని, ఆ సమయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారు తమకు లభించిన 11 అంకెల ఐడీ నంబర్‌ను వారికి చూపిస్తే సరిపోతుందని కలెక్టర్ వివరించారు. ఈ ఐడీ నంబర్‌ను ప్రతి ఒక్కరూ స్క్రీన్ షాట్ లేదా నోట్ రూపంలో భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.జనాభా గణన అనేది దేశ ప్రణాళికా రచనకు అత్యంత కీలకమైన కార్యక్రమం అని,జిల్లాలోని ప్రతి పౌరుడు బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని జనగణనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఓ జవహర్, అధికారులు పాల్గొన్నారు.

# జనగణనలో భాగస్వాములు కండి

- స్వీయ నమోదుతో సమయం ఆదా:భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

దేశాభివృద్ధికి దిక్సూచి వంటి జనాభా గణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.ఆదివారం ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన 'స్వీయ గణన'విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జనాభా గణన-2027లో భాగంగా జిల్లాలో ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలు తమ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా వెబ్‌సైట్‌ను సందర్శించి,సెల్ఫ్ ఎన్యూమరేషన్ లాగిన్ ద్వారా తెలంగాణ రాష్ట్రం ఎంచుకొని వివరాలు నమోదు చేయాలని సూచించారు.కుటుంబ పెద్ద పేరు,మొబైల్ నంబర్ నమోదు చేశాక వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి,భాషను ఎంచుకోవాలని వివరించారు. అనంతరం జిల్లా, గ్రామం, పిన్ కోడ్ వివరాలతో పాటు మొబైల్ లొకేషన్ ఆన్ చేసి ఇంటి గుర్తింపును సెట్ చేయాలని, ఇంటికి సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సబ్మిట్ చేయాలన్నారు.నమోదు పూర్తయ్యాక వచ్చే 11 అంకెల సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీని స్క్రీన్ షాట్ లేదా నోట్ చేసి భద్రపరుచుకోవాలని, మే 11 తర్వాత ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఐడీ చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని కలెక్టర్ తెలిపారు. దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, మన సమాచారాన్ని మనమే స్వయంగా నమోదు చేసుకునే బాధ్యత నెరవేరుతుందన్నారు. ఇండ్ల జాబితా గణన మరియు జనాభా గణన మొదటి దశ మే 11 నుండి జూన్ 9 వరకు కొనసాగుతుందని, ఈ సమయంలో ప్రతి ఇంటి పరిస్థితి, సౌకర్యాల వివరాలు సేకరిస్తామని వెల్లడించారు. జనాభా లెక్కల చట్టం 1948 ప్రకారం ప్రజలు ఇచ్చే సమాచారం పూర్తిగా సురక్షితంగా, గోప్యంగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తు ప్రణాళికలు, ప్రభుత్వ పథకాల పకడ్బందీ అమలుకు ఈ గణాంకాలు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన వివరాలు అందించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. జిల్లాలో ఈ ప్రక్రియ కోసం 756 మంది ఎన్యూమరేటర్లను, 886 మంది సూపర్ వైజర్లను నియమించి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ జవహర్, డీపీఆర్వో శ్రీనివాస్,ఆర్డీఓ హరికృష్ణ,మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడాలి

- బీఆర్ఎస్ శ్రేణులకు మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పిలుపులి



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 26**

వరంగల్ జిల్లా: పర్వతగిరి మండలం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు ఏప్రిల్ 27న పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రంలో మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు మండలంలోని అన్ని గ్రామాల్లో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు పర్వతగిరి మండల కేంద్రంలోని చౌరస్తాలో మండల పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.జిల్లా,మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు తప్పనిసరిగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు.

# 40 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

**- స్టేషన్ ఘనపూర్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం**






**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఏప్రిల్ 26**
జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ 1985–86 విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. నాలుగు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందంతో మురిసిపోయారు.కార్యక్రమం ప్రారంభంలో పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుంటూ, ఒకరినొకరు గుర్తు పట్టుకుంటూ హర్షాతిరేకానికి లోనయ్యారు. కొంతమంది స్నేహితులు చాలా కాలం తర్వాత కలవడంతో భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం సమూహ ఫోటోలు తీసుకుంటూ ఆ క్షణాలను స్మృతులుగా నిలుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల దశలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువుల బోధన విధానం, క్రమశిక్షణ, పాఠశాలలో జరిగిన వినోదాత్మక సంఘటనలు, క్రీడా పోటీలు, వార్షికోత్సవ వేడుకలను గుర్తు చేసుకుంటూ ఆ రోజులను మళ్లీ అనుభవించినట్టుగా భావించారు. కొందరు తమ ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరు తమ జీవిత ప్రయాణం, వృత్తి, కుటుంబ పరిస్థితుల గురించి పరిచయం చేసుకుంటూ అనుభవాలను పంచుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన తమ సహపాఠుల విజయాలను అభినందిస్తూ గర్వంగా పేర్కొన్నారు.ఈ సమ్మేళనం స్నేహబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని నిర్ణయించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించేందుకు కూడా కొందరు ముందుకు వచ్చారు.కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# బెల్ట్ షాపులపై చర్యలు ఎక్కడ?

**- ఎక్సైజ్ శాఖ అలసత్వంపై గ్రామస్థుల ఆగ్రహం"**











**వేంసూరు,ఏప్రియల్26(తెలుగు గళం) న్యూస్:**మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో బెల్ట్ షాపుల నియంత్రణపై ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సామాజిక శాంతి, ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గుడులు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయం, చర్చిల సమీపంలో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కనీసం 100 మీటర్ల దూరంలోనే మద్యం విక్రయాలు జరగాలని నిర్ణయించి, ఆ తీర్మాన ప్రతిని ఎక్సైజ్ శాఖకు అందజేసింది.అయితే, ఇప్పటివరకు సంబంధిత శాఖ నుంచి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు ఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం, కాల్స్‌కు స్పందించకపోవడం వంటి వ్యవహారం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ఈ నేపథ్యంలో పంచాయతీ తీర్మానాన్ని అమలు చేయించేందుకు, ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు గ్రామ ప్రజలు సిద్ధమవుతున్నారు. అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని గ్రామస్థులు పిలుపునిచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. కాటారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, శంకరంపల్లి సర్పంచ్ అజ్మీర శారద–కిషన్ నాయక్ దంపతుల కుమారుడు శ్రీకాంత్ నాయక్, జరుపుల వీరమ్మ–మేఘ్యు నాయక్ దంపతుల కుమార్తె ప్రణీతల వివాహం అత్యంత వైభవంగా జరిగింది.ఈ వేడుకకు హాజరైన గండ్ర వెంకటరమణారెడ్డి నూతన వధూవరులను పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆశీర్వదించారు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో మాజీ సర్పంచ్ లావుడియా దాసు నాయక్, లంబాడీల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, నాయకులు లావుడియా కవితా జైపాల్ నాయక్, భూక్య మమతా మహిపాల్ నాయక్, రిటైర్డ్ హెడ్మాస్టర్ లావుడియా శారదా రామ్ నాయక్, రఘురాం నాయక్, అజ్మీర రంజిత్ నాయక్, అజ్మీర రవి నాయక్, అజ్మీర చీమన్ నాయక్, మాలోత్ హనుమంతు నాయక్, లావుడియా గోవర్ధన్ నాయక్, రమ పరశురాం నాయక్, గణపతి నాయక్,



అనంత్ రామ్, సునీత సునీల్ నాయక్, కల్పన గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.ఈ వివాహ మహోత్సవంలో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు,బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన మహిరా కేఫ్ ౘ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

**- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**



**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 26**
నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డు ఎస్ బి ఐ బ్యాంక్ ఎదురుగా నూతనంగా నిర్మించిన మహీరా కేఫ్ ౘ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు శిరంశెట్టి రాకేష్ – జీవన గార్ల ఆహ్వానం మేరకు కేఫ్ ౘ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ౘ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ,మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి, ముత్తినేని వెంకన్న,ఎలకంటి విజయ్ కుమార్,శ్రీరామోజు రోజా రాణి,పొన్నాల మనీషా ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కర్స్ రమేష్,దేవోజు సదానందం,బిట్ల మనోహర్,మంచినీళ్ల నాగరాజు,చిప్ప నాగ,యూత్ సభ్యులు దేవోజు హేమంత్, భూక్య గణేష్ ,చీకటి శివమణి, కొర్ర రాహుల్,అభి తదితరులు పాల్గొన్నారుద

# అహింస,సామరస్యానికి ప్రతీక వాసవి మాత:ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,కలెక్టర్ రాహుల్ శర్మ



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
అహింసా మార్గాన్ని అనుసరిస్తూ సమాజంలో శాంతి, ధర్మం మరియు సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప దైవం శ్రీ వాసవి మాత అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొనియాడారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) కార్యాలయంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వాసవి మాతా జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి నాడు జరుపుకునే వాసవి మాత జన్మదినం ఎంతో పవిత్రమైనదని, పార్వతీ దేవి అవతారమైన ఆమె అహింసా మార్గాన్ని ప్రబోధించి సమాజానికి శాంతి సందేశాన్ని అందించారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం శుభపరిణామమని, ఇది సమాజానికి గౌరవప్రదమైన విషయమని వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ జిల్లా ప్రజలందరూ ఈ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.వాసవి మాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ లభించాలని, శాంతి, ఐక్యత మరియు అభివృద్ధి పథంలో జిల్లా ముందంజలో ఉండాలని వారు ఆకాంక్షించారు. సమాజ శ్రేయస్సు కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, స్థానిక కౌన్సిలర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో శ్రీ చైతన్య పేరిట పాఠశాల లేదు:ఎంఈఓ రాజేశ్వరరావు



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్26(తెలుగుగళం) న్యూస్:**సత్తుపల్లి పట్టణంలో శ్రీ చైతన్య పేరిట ఏ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదని సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావుస్పష్టంచేశారు.ప్రభుత్వ గుర్తింపు లేని విద్యాసంస్థల్లో పిల్లలను చేర్పిస్తే భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల సమయంలో ఎదురయ్యే నష్టాలకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.
విద్యార్థులను చేర్పించే ముందు సంబంధిత పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.సత్తుపల్లిలో ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ చైతన్య పాఠశాలపై చర్య తీసుకోవాలని వచ్చిన పిర్యాదు మేరకు ఎంఈఓ రాజేశ్వరరావు పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలోఆయనమాట్లాడారు.ఏ పేరుతో గుర్తింపు ఉంటే ఆ పేరుతోనేప్రభుత్వ గుర్తింపు ఏ పేరుతో ఉందో అదే పేరుతో పాఠశాల నిర్వహించడంతో పాటు ప్రచారం చేయాలని తెలిపారు. లేనిపక్షంలో చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల్లోని బ్రాంచీల్లో చదివిన విద్యార్థుల ఫోటోలు, మార్కులను స్థానిక కరపత్రాల్లో ముద్రించి తల్లిదండ్రులను మోసం చేయవద్దని, అసత్య ప్రచారం చేయవద్దని యాజమాన్యాలకు సూచించారు.అలాగే, అడ్మిషన్ల పేరుతో మండుటెండల్లో ఉపాధ్యాయులను విద్యార్థుల ఇళ్ల చుట్టూతిప్పవద్దనియాజమాన్యాలకు సూచించారు. పాఠశాల విద్యాశాఖ నిబంధనల ప్రకారం అకాడమిక్ క్యాలెండర్, రెండో శనివారం సెలవు వంటి నియమాలను అన్ని విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ సమావేశంలో సత్తుపల్లి మండలంలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి







**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 26**
నర్సంపేట మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ శీలం రాంబాబు- కవిత గార్ల కుమార్తె తేజస్విని- సంపత్ గార్ల వివాహం పెద్ది రంగారెడ్డి ఫంక్షన్ హాల్లో జరగగా వారి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డినర్సంపేట డివిజన్ ఆదబ్ హైదరాబాద్ రిపోర్టర్ కాసర్ల నరసింహ రెడ్డి- నర్మదా గార్ల మనవరాలు , మనవడు దీపిక,దీక్షిక, సాయి సూరజ్ రెడ్డి గార్ల నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ ఓడినింపూట మరియు పంచ కట్టు కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించరూ అలాగే నర్సంపేట రూరల్ మండలం రాజుపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోతి చెన్నయ్య-లక్ష్మి గార్ల కుమార్తె రమ్య- చంద్ర ప్రకాష్ గార్ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించరూ నర్సంపేట పట్టణానికి చెందిన గందె కృష్ణమూర్తి గుప్తా - వరలక్ష్మీ గార్ల కుమార్తె సస్మిత - పృధ్విరాజ్ గార్ల వివాహం జీ ర్ బీ ఫంక్షన్ హాల్ నందు జరగగా వారి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, ర్ స్ స్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, బీ ర్ టి యు జిల్లా అధ్యక్షులు, ఖానాపురం మాజీ ఎంపీపీ, నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 70 ఎకరాల్లో మొక్కజొన్న దగ్ధం

**- రైతులను ఆదుకుంటాం-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి మొగుళ్లపల్లి**
మొగుళ్లపల్లి మండలంలోని గణేష్‌పల్లి, పెదకోమటిపల్లి గ్రామాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటనపై భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ఆయన ప్రమాదం జరిగిన పొలాలను స్వయంగా పరిశీలించి, నష్టపోయిన రైతులతో మాట్లాడి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గణేష్‌పల్లి,పెదకోమటిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 17 మంది రైతుల 70 ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతైందని తెలిపారు.ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ లోపం కారణంగానే గత రెండు మూడు ఏళ్లుగా ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ సీఎండీ వరుణ్ రెడ్డితో మాట్లాడారు.వెంటనే సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని సీఎండీ హామీ ఇచ్చారు. అలాగే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో మాట్లాడగా,ఆయన స్వయంగా ఘటనా స్థలాన్ని సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేయిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. దగ్ధమైన మొక్కజొన్న కంకులను కూడా కొనుగోలు చేసేలా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే కోరారు. రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్ శాఖల సమన్వయంతో త్వరితగతిన నివేదికలు తయారు చేయించి, రైతులకు గరిష్టంగా నష్టపరిహారం అందేలా ప్రభుత్వం తరఫున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేతికొచ్చిన పంట కళ్లముందే బూడిదవడం బాధాకరమని, రైతులు ధైర్యంగా ఉండాలని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్‌లో నేడు తైబజార్ వేలం: జీపీ నిబంధనల మేరకు పాల్గొనాలని సర్పంచ్ సూచన



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 26**
వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ గ్రామంలో నేడు తైబజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్, పంచాయతీ కార్యదర్శి అల్లావుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ వేలం పాట నిర్వహిస్తామని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా రూ.2 లక్షలు డిపాజిట్ చెల్లించి, జీపీ నిబంధనల మేరకు వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

# ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా జయతి







**సత్తుపల్లి,వేంసూరు,ఆర్ సి,ఏప్రియల్26(తెలుగుగళం)న్యూస్:**
ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి పట్టణంలో,వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో ఆర్యవైశ్యులు వారి కుల ఆరాధ్య దైవం అయిన శ్రీ పెనుగొండ వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా జయంతి వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి వేద పండితులచే ప్రత్యేక విశిష్ట పూజలు కుంకుమ పూజలు చేశారు.అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో:పోలిశెట్టి శివకుమార్,నడిపల్లి వాసుదేవరావు,పసుమర్తి శ్రీనివాసరావు,య శోద హరిరామకృష్ణ,కొత్తా రామారావు,దోసపాటి ఆంజనేయు లు,కొణిజర్ల వెంకటేశ్వరరావు,ముచ్చనపల్లి మోహిని,కొణిజర్ల సునంద, అనుమోలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుల పరామర్శ



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ ఏప్రిల్26**
వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం అన్నారం పెద్ద తండా గ్రామానికి చెందిన పర్వతగిరి మాజీ ఎంపీపీ లునావత్ పంతులు నాన్న లునావత్ ధన్ సింగ్ మరణించగా నేడు వారి పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సుశీల వీరన్న, అన్నారం సర్పంచ్ గాడిపెల్లి మహేందర్, దుపతండ సర్పంచ్ తిరుపతి, రావుర్ ఉప సర్పంచ్ కొమ్ము రమేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు చల్ల వెంకన్న,సినియార్ నాయకులు బాబ్ చంద్రు, మిట్టి, మాజీ సర్పంచ్లు బాబు, జడల కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు విజేందర్,వార్డ్ సభ్యులు గడిపెల్లి రాజబాబు,పవన్ కళ్యాణ్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కాంగ్రెస్ నేతల హాజరు"







**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 26(తెలుగుగళం)న్యూస్:**
పట్టణంలోని వెంగళరావు నగర్‌లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనందబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 70 ఎకరాల్లో మొక్కజొన్న దగ్ధం

**- రైతులను ఆదుకుంటాం-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**








**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి మొగుళ్లపల్లి**
మొగుళ్లపల్లి మండలంలోని గణేష్‌పల్లి, పెదకోమటిపల్లి గ్రామాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటనపై భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ఆయన ప్రమాదం జరిగిన పొలాలను స్వయంగా పరిశీలించి, నష్టపోయిన రైతులతో మాట్లాడి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గణేష్‌పల్లి,పెదకోమటిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 17 మంది రైతుల 70 ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతైందని తెలిపారు.ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ లోపం కారణంగానే గత రెండు మూడు ఏళ్లుగా ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ సీఎండీ వరుణ్ రెడ్డితో మాట్లాడారు.వెంటనే సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని సీఎండీ హామీ ఇచ్చారు. అలాగే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో మాట్లాడగా,ఆయన స్వయంగా ఘటనా స్థలాన్ని సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేయిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. దగ్ధమైన మొక్కజొన్న కంకులను కూడా కొనుగోలు చేసేలా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే కోరారు. రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్ శాఖల సమన్వయంతో త్వరితగతిన నివేదికలు తయారు చేయించి, రైతులకు గరిష్టంగా నష్టపరిహారం అందేలా ప్రభుత్వం తరఫున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేతికొచ్చిన పంట కళ్లముందే బూడిదవడం బాధాకరమని, రైతులు ధైర్యంగా ఉండాలని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# హనుమాన్ గోల్డ్ షాప్ ఓనర్ బండి రాజు-కస్తూరి వివాహానికి హాజరైన మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధు



**తెలుగు గళం న్యూస్ ఐనవోలు/ఏప్రిల్ 26**
హనుమకొండ జిల్లా:ఐనవోలు హనుమాన్ గోల్డ్ షాప్ ఓనర్ బండి రాజు-కస్తూరి వివాహ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఐనవోలు మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వీరితో పాటు బొల్లెపెల్లి శ్రీనివాస్, బొల్లెపెల్లి రఘు, బొల్లెపెల్లి సతీష్, వినోద్ కుమార్, ఒంటిమామిడిపల్లి వార్డు మెంబర్ శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## సీతారామపురంలో వృద్ధులకు మటన్ భోజనాల పంపిణి

**తెలుగు గళం న్యూస్ దేవరుప్పుల ఏప్రిల్ 26**
జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సితరాంపురం గ్రామంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీక్లీ సర్వీస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు ప్రేమ సధన్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కాన్మాయిగూడెంకి చెందిన సామాజిక సేవకుడు కారోబార్ కాసాని అశోక్ ఆశ్రమంలో నివసిస్తున్న 20 మంది వృద్ధులకు రుచికరమైన మటన్ భోజనాలు మరియు 5 లీటర్ల పెరుగు డబ్బాను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ, అశోక్ నిరంతరం సమాజ సేవలో ముందుండి, అవసరంలో ఉన్న వారికి సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఫౌండేషన్ కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి భగవంతుడు ఎల్లప్పుడూ ఆరోగ్యం, సుఖశాంతులు ప్రసాదించాలని ఆకాంక్షించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు మటన్ భోజనాన్ని ఆస్వాదించి, అశోక్ కుటుంబాన్ని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతను చాటిచెప్పే మంచి ఉదాహరణగా నిలిచింది.

## మే 2 వ తేదీన ఖమ్మంలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయండి




**సత్తుపల్లి, ఆర్ సి,ఏప్రియల్ 26(తెలుగుగళం)న్యూస్:**
స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మే నెలలో 2 వ తారీఖు శనివారం రోజున సాయంత్రం 6.45 గంటలకు ఖమ్మంలో భారీ బహిరంగసమావేశంజరుగుతుందని, ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు అత్యధికసంఖ్యలోపాల్గొంటున్నారు అని సత్తుపల్లి పరిసర ప్రాంతాల యువకులు కూడా పాల్గొనాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జమాతే ఇస్లామీ హింద్ నేతలు హమీద్ మహమ్మద్ ఖాన్, స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్, జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సాదిఖ్ అహ్మద్, ఎస్ ఐ ఓ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ ఫరాజ్ అహ్మద్ పాల్గొంటారు అని, ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళా క్షేత్రం, పెవిలియన్ గ్రౌండ్ వెనుక సమావేశం జరగనుంది అని తెలిపారు.

## వేంసూరు మండలంలో పిడమర్తి విస్తృత పర్యటన"




**వేంసూరు,ఏప్రిల్ 26(తెలుగు గళం) న్యూస్:**
మండల పరిధిలోని పలు గ్రామాల్లో పిడమర్తి రవి విస్తృత పర్యటన చేశారు ఇటీవల కాలంలో హైదరాబాదు పట్టణంలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి పి డమర్తిని అభినందించి ఒక ఉత్తమమైన స్థానానికి కేటాయిస్తానని చెప్పిన విషయం అందరికి తెలిసిందే తెలంగాణ పోరాటంలో ఉద్యమంలో కీలకపాత్ర వహించిన పిడమర్తి రవికి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని చాలామంది ముఖ్యమంత్రి గారికి విన్నవించుకోవడం జరిగింది ఆదివారం మండలంలో పర్యటించిన పిడమర్తి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు అందరికి అందుతున్నాయని ప్రజాపాలనలో ప్రజలకు అవసరతలు గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తున్నామని ప్రజాపాలన ద్వారా ఈరోజు ప్రజలందరు చాలా సంతోషం గా ఉన్నారు అని చెప్పారు ఆయన ఈరోజు వేంసూర్ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అనేకమంది ని కలవడం జరిగింది.

## దౌలత్ నగర్‌లో గోడ్డలితో దాడి -- పోలీసుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం






**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి, ఏప్రిల్ 26**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో ఆదివారం ఉద్రిక్తతకు దారితీసిన దాడి ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కత్తుల శ్రీనివాస్‌పై గుర్తుతెలియని వ్యక్తులు గోడ్డలితో దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన గ్రామంలో కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు, మధ్య గ్రామంలోనే జరిగిన ఈ దాడితో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. గాయపడిన శ్రీనివాస్‌ను గ్రామస్తులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై సమాచారం అందించినప్పటికీ పోలీసులు ఆలస్యంగా స్పందించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, వెంటనే సంఘటన స్థలానికి చేరుకోకపోవడం పోలీసుల నిర్లక్ష్యంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. "గ్రామంలో భద్రత లేకపోతే మేమెలా జీవించాలి?" అంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాడి వెనుక కారణాలు ఇంకా తెలియకపోవడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలు వెల్లడించాలని, నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని, బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని, గ్రామంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

## ఇల్లందు ప్రెస్ క్లబ్ కార్డును ఆవిష్కరించిన ఇల్లెందు శాసనసభ్యులు కనకయ్య

**– ప్రజలకు అన్యాయం జరుగుతే నిగ్గు తేల్చే విధంగా పాత్రికేయులు ప్రయత్నం చేయాలి**




**ఇల్లందు న్యూస్ :-** ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ఆ ప్రాంత అభివృద్ధిని జరుగుతున్న తీరును పాత్రికేయులు తమ కలం ద్వారా నిజాలు రాయాలని, ప్రజలకు అన్యాయం ఏమాత్రం జరిగినా నిగ్గు తేల్చేవిదంగా విధంగా పాత్రికేయులు పనిచేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గుగ్రం రాజేష్, సిహెచ్.సంతోష్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు మాటేటి మధు, ప్రధాన కార్యదర్శి తాడూరు శేఖర్, కోశాధికారి గౌరీశెట్టి విజ్ఞాన్, ఉపాధ్యక్షులు ఆవుల భాస్కర్, కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శులు షేక్ రఫీ,,గూగులోత్ రాజేష్, షేక్ చాంద్ పాషా, శివశంకర్, ప్రచార కార్యదర్శి దాస్యం సురేంద్రబాబు మిగతా కార్యవర్గ సభ్యులు కమిటీ మెంబర్లు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి ఆయన చేతుల మీదుగా ఇల్లందు ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సెల్ ఫోన్ నెంబర్ల డైరీలను ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ గతంలో పేపర్ కు మండలానికి పట ్టణానికి ఒకే వారు ఉండేవారని, నేడు పేపర్లు పెరిగి నేడు అనేక పత్రికలు రావడం మూలంగా నిజాన్ని వెలికి తీసే బాధ్యత నేడు ఎక్కువ మందికి లభించిందన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆ ప్రాంత అభివృద్ధి పట్ల సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీపీలో ఎమ్మెల్యేలు వారికున్న బాధ్యతను విధానాన్ని మరిచిపోయి పని చేసినప్పుడు ఏ మాత్రం తేడా చూపించినప్పుడు ప్రజలకు జవాబు దారిగా నిజాన్ని నిగ్గు తెల్చే విధంగా తమ కలం పని చేయాలని శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ మంచికి మంచి చెడు చెడు రాసే విధంగా ప్రయత్నం చేయాలని ఒక సూచన చేస్తున్నానని అని ఆయన తెలిపారు. నాయకులకు విలేకరులకు నిజాలు అబద్ధాలు రెండు ఉంటాయని కానీ ప్రజలకు మాత్రం నిజాలే తెలపాలని నిజాలే వారికి కావాలని నిజం మాత్రమే విలేకరులు చెప్పాలని అని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధిలు పాత్రికేయులు ప్రజల కోసం పని చేయాలని ఏదన్నా రహదారి వేసిన సంక్షేమ పథకం గురించి చెప్పిన అది ఆ ప్రాంతం వరకే ఉంటుందని, పాత్రికేయులు రాసే వార్త గల్లి నుంచి ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి చేరవేసే విధంగా పాత్రికేయుల కృషి చేయాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిగా వుంటూ ప్రజలకు ఏ విధమైన అన్యాయం జరిగినా నిగ్గు తేల్చే విధంగా ప్రతి పాత్రికేయుడు ప్రయత్నం చేయాలి అని తెలిపారు. డి. వీరన్న,మహేందర్ రెడ్డి, అబ్బూరి డానియల్, బత్తుల రాధాకృష్ణ, కే.సతీష్, వి.రాజు ఎస్ ప్రసాద్, ఐ ఎన్ టియు సి నాయకులు గోచికొండ సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండలంలో మేడే పోస్టర్ల ఆవిష్కరణ చేసిన టియుసిఐ




**ఇల్లందు న్యూస్:-** ఇల్లందు మండలంలోని పోలారం, కొమరారం, మాణిక్యారం, మసివాగు, దేశ తండ గ్రామపంచాయతీ కేంద్రంలో మే మొదటి తేదీన జరుపుకునే మే డే కార్మికుల కర్షకుల పండగ సందర్భంగా ఆదివారం టి యు సి ఐ సంఘ నాయకులు మేడే పోస్టర్ల ద్వారా ప్రచారం చేశారు. చికాగో పోరాట అమరవీరులప్రాణత్యాగాలు, ఉద్యమాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోం దని, మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై కార్మికవర్గం ఉద్యమించాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, రేస్ బోస్ పాయం వెంకన్న పిలుపు నిచ్చారు. ఆదివారం పోలారం కొమరారం దేశీయ తండా, మాణిక్యారం మసివాగు సెంటర్లలో హమాలీ గ్రామ పంచాయతీ సొసైటీ హమాలీల ఆధ్వర్యంలోపోస్టర్లను ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు పాల్గొని మాట్లాడుతూప్రతి సంవత్సరం మేడే సందర్భంగా టియుసిఐ జాతీయ రాష్ట్ర కమిటీలు డిమాండ్స్ రూపొందించి పిలుపునిస్తాయని,ఈసారి. దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు. పరాయి పాలనలోనే కార్మిక సంఘం పెట్టుకునే హక్కును కనీస వేతనాల హక్కును సాధించుకున్న చట్టాలను మన ఓట్లతో గెలిచిన మన పాలకులే కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు ఏహక్కులు లేకుండా కట్టుబానిసలుగా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వం మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను తెలంగాణలో అమలు చేయకుండా శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. మేడే ను కార్మికవర్గం స్ఫూర్తిగా తీసుకొని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని, అన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ కోటయ్య, గాంధీ, సత్యనారాయణ, లక్ష్మయ్య, వీరన్న,లస్కర్,లక్ష్మణ్ సొసైటీ హమాలీ వీరన్న సునీల్ కౌసల్య హమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లల స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉందా.. అయితే ఈ సమస్యలు వస్తాయి జాగ్రత్త..



ఆధునిక పేరెంటింగ్‌లో పిల్లల స్క్రీన్ టైమ్‌కు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనే ఆందోళన పెరుగుతోంది. అయితే ఇప్పుడు ఇది పిల్లల అభివృద్ధిపై ప్రభావం చూపుతున్న నిశ్శబ్ద మహమ్మారిగా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా దేశంలో పిల్లల్లో మాట ఆలస్యం కేసులు పెరుగుతుండటానికి అధిక స్క్రీన్ టైమ్ ప్రధాన కారణంగా గుర్తిస్తున్నారు. పిల్లలు మొదటి మాట పలకకముందే వారి మెదడు కమ్యూనికేషన్‌కు సిద్ధమవుతుంది. జీవితంలోని మొదటి మూడు సంవత్సరాలు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకం. ఈ సమయంలో తల్లిదండ్రులతో జరిగే ప్రతి చిన్న సంభాషణ కూడా భవిష్యత్తులో మాట్లాడే సామర్థ్యానికి బలమైన పునాది వేస్తుంది. పిల్లలు మాట్లాడటం నేర్చుకోవడం పాసివ్‌గా జరగదు. వారు ముఖాముఖి సంభాషణల ద్వారా, తల్లిదండ్రుల ముఖ కవళికలకు స్పందించడం ద్వారా, శబ్దాలను అనుకరించడం ద్వారా నేర్చుకుంటారు. ఈ సహజ సంభాషణలు తగ్గి, వాటి స్థానంలో స్క్రీన్ వినియోగం పెరిగితే, పిల్లల మెదడుకు అవసరమైన కమ్యూనికేషన్ ప్రేరణ తగ్గిపోతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. సరైన సమయంలో మాటలు రాకపోతే.. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, ట్యాబ్‌లు చిన్నారుల రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. చాలా సందర్భాల్లో తల్లిదండ్రులు పిల్లలను శాంతపరచడానికి స్క్రీన్‌లను ఉపయోగిస్తున్నారు. ఇది తాత్కాలికంగా సహాయపడినా, దీర్ఘకాలంలో మాట అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉండడం వల్ల పిల్లలతో గడిపే సమయం తగ్గిపోతుంది. తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశాలు తగ్గిపోవడం వల్ల భాషా అభివృద్ధి దెబ్బతింటుంది. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో టీవీ నడుస్తుండటం కూడా పిల్లల మెదడుపై ఒత్తిడిని పెంచి, మాట నేర్చుకునే ప్రక్రియను మందగిస్తుంది. పిల్లలలో మాట ఆలస్యం లక్షణాలను తల్లిదండ్రులు గుర్తించడం చాలా ముఖ్యం. ఒక సంవత్సరానికి పిల్లలు కొన్ని శబ్దాలు చేయాలి, తమ పేరును గుర్తించాలి. 18 నెలల వయస్సులో కొన్ని పదాలు పలకాలి. రెండు సంవత్సరాల వయస్సులో సులభమైన వాక్యాలు మాట్లాడగలగాలి. పిల్లలు కంటి కాంటాక్ట్ ఇవ్వకపోవడం, పేరుకు స్పందించకపోవడం, మాటల బదులు సంకేతాలతోనే కమ్యూనికేట్ చేయడం, పదాల వినియోగం తక్కువగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే, అది మాట ఆలస్యానికి సంకేతంగా భావించాలి. చాలా సందర్భాల్లో అధిక స్క్రీన్ టైమ్ ఈ సమస్యకు కారణంగా ఉంటుంది. స్క్రీన్ వినియోగాన్ని తగ్గించాలి.. భారతీయ కుటుంబాల్లో న్యూక్లియర్ ఫ్యామిలీ వ్యవస్థ, బిజీ జీవనశైలి, గాడ్జెట్‌ల పెరుగుదల వల్ల స్క్రీన్ టైమ్ పిల్లల రోజువారీ జీవితంలో కీలక భాగమైంది. ఎడ్యుకేషనల్ వీడియోలు కూడా నిజ జీవిత అనుభవాలకు ప్రత్యామ్నాయం కావని నిపుణులు చెబుతున్నారు. పిల్లల ఆరోగ్యకరమైన అభివృద్ధికి చిన్న వయస్సులోనే స్క్రీన్ వినియోగంపై నియంత్రణ అవసరం. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు స్క్రీన్ టైమ్ పూర్తిగా నివారించడం మంచిది. రెండు సంవత్సరాల పైబడిన పిల్లలకు రోజుకు గరిష్టంగా ఒక గంట మాత్రమే, అది కూడా తల్లిదండ్రుల సమక్షంలో ఇవ్వాలి. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపడం, మాట్లాడడం, కథలు చెప్పడం, ఆటలు ఆడించడం వంటి కార్యకలాపాలు చేయాలి. భోజన సమయం, ఆట సమయం, నిద్ర సమయాల్లో స్క్రీన్‌లను పూర్తిగా దూరంగా ఉంచాలి. ముఖ్యంగా తల్లిదండ్రులే మంచి అలవాట్లను పాటిస్తే, పిల్లలు వాటిని అనుసరిస్తారు. పిల్లల మాట అభివృద్ధిపై సందేహం ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం అవసరం. పీడియాట్రిషన్, స్పీచ్ థెరపిస్ట్ సహాయం తీసుకుంటే సమస్యను ప్రారంభ దశలోనే నియంత్రించవచ్చు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో మాట ఆలస్యం ఒక పెరుగుతున్న సమస్యగా మారుతున్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీన్ని నివారించడం పూర్తిగా సాధ్యమేనని నిపుణులు సూచిస్తున్నారు.

తెలుగు గళం

సోమవారం, ఏప్రిల్ 27 2026








# ఔటా.. నాటౌటా..? అభిషేక్ శర్మ క్యాచ్‌పై పెను వివాదం

సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. బ్లెస్సింగ్ ముజారబానీ వేసిన షార్ట్ పిచ్ బంతిని అభిషేక్ శర్మ భారీ షాట్ ఆడాడు. డీప్ స్క్వేర్ లెగ్ దిశగా వెళ్తున్న ఆ బంతిని వరుణ్ చక్రవర్తి ముందుకు డైవ్ చేస్తూ అద్భుతంగా అందుకున్నాడు. అయితే బంతి నేలకు తగిలినట్లు అనుమానం రావడంతో ఫీల్డ్ అంపైర్లు నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు నివేదించారు. రీప్లేలో బంతి నేలను తాకి పైకి లేచినట్లు కనిపిస్తు న్నప్పటికీ, అంపైర్ మాత్రం అది క్లీన్ క్యాచ్ అని భావించి అవుట్‌గా ప్రకటించాడు. బ్యాటర్‌కు దక్కని వెసులు బాటు. సాధారణంగా క్రికెట్ నిబంధనల ప్రకారం, ఏదైనా నిర్ణయం విషయంలో సందేహం ఉంటే దాని ప్రయోజనం బ్యాటర్‌కే దక్కాలి. కానీ ఇక్కడపరుగులు చేసి అర్ధశతకానికి చేరువైన అభిషేక్, తీవ్ర అసంతృప్తితో మైదానాన్ని వీడాల్సి వచ్చింది. వరుణ్ చక్రవర్తి అంతకుముందు ఓవర్‌లో 25 పరుగులు సమర్పించుకున్నప్పట కీ, ఈ క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. హైదరాబాద్‌కు మెరుపు ఆరంభం..టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చారు. ఈ ఇద్దరూ కలిసి కేవలం 34 బంతుల్లోనే 82 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సీజన్‌లోనే పవర్‌ప్లేలో అత్యధిక స్కోరు నమోదు చేసి సన్ రైజర్స్ రికార్డు సృష్టించింది. ట్రావిస్ హెడ్ 21 బంతుల్లో 46 పరుగులు చేసి అవుట్ కాగా, ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ ఇషాన్ కిషన్ కూడా వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ముజారబానీ ఒకే ఓవర్‌లో కిషన్, అభిషేక్ ఇద్దరినీ అవుట్ చేసి కోల్‌కతాను రేసులోకి తెచ్చాడు. అభిషేక్ శర్మ అవుట్ కాకపోయి ఉంటే సన్‌రైజర్స్ స్కోరు మరింత భారీగా ఉండేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సాంకేతికత అందుబాటులో ఉన్నా ఇలాంటి తప్పుడు నిర్ణయాలు రావడం ఆటపై ప్రభావం చూపుతాయని నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో మండిపడుతున్నారు. ఈ వివాదాస్పద నిర్ణయం మ్యాచ్ ఫలితంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# కొత్త చరిత్ర సృష్టించిన ముఖేష్ అంబానీ! తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్




భారత కార్పొరేట్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని రాసుకుంటూ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.95,610 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసి, వార్షిక లాభాల్లో 10 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిన తొలి భారతీయ కంపెనీగా నిలిచింది. ముఖేష్ అంబానీ నేతృత్వంలోని ఈ సంస్థ, గత ఏడాది రూ.80,787 కోట్ల లాభంతో పోలిస్తే 18 శాతం వృద్ధిని నమోదు చేసింది. అయితే నాలుగో త్రైమాసికం (ఞ4ఖీ26)లో కొంత మందగమన సంకేతాలు కనిపించాయి. గత ఏడాది ఇదే కాలంలో రూ.19,407 కోట్లుగా ఉన్న లాభం, ఈసారి 12.6 శాతం తగ్గి రూ.16,971 కోట్లకు చేరింది. ముఖ్యంగా ఆయిల్-టు-కెమికల్స్ విభాగంలో బలహీనత, పెరుగుతున్న ఖర్చులు ఈ తగ్గుదలకు కారణమయ్యాయి. అయినప్పటికీ జియో ప్లాట్‌ఫామ్స్, రిలయన్స్ రీటేల్ వంటి వినియోగదారుల వ్యాపారాలు వేగంగా అభివృద్ధి చెందుతూ కంపెనీకి బలాన్నిస్తున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ రిటైల్ దేశవ్యాప్తంగా 20,000 స్టోర్ల మైలురాయిని దాటడం గమనార్హం. నాలుగో త్రైమాసికంలో కంపెనీ స్థూల ఆదాయం 12.9 శాతం పెరిగి రూ.3,25,290 కోట్లకు చేరుకోగా, మొత్తం ఖీ26లో ఆదాయం 9.8 శాతం వృద్ధితో రూ.11,75,919 కోట్ల రికార్డు స్థాయిని అందుకుంది. జుదీ×ఱణూ కూడా 13.4 శాతం పెరిగి రూ.2,07,911 కోట్లకు చేరింది. స్టాక్ మార్కెట్ పరంగా చూస్తే, 2026లో ఇప్పటివరకు కంపెనీ షేర్ ధర దాదాపు 15 శాతం పడిపోయినా, మార్కెట్ క్యాప్ రూ.18 లక్షల కోట్లకు పైగా ఉండి, దేశంలో అత్యంత విలువైన కంపెనీగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇతర ప్రధాన కంపెనీలతో పోలిస్తే ఎణఖీజ బ్యాంక్ రూ.76,026 కోట్ల లాభంతో రెండో స్థానంలో ఉండగా, ాదీ× సుమారు రూ.83,746 కోట్ల లాభాన్ని నమోదు చేసే అవకాశముంది. ఐటీ దిగ్గజం టీసీఎస్ రూ.49,454 కోట్ల లాభంతో వెనుకబడి ఉంది. మొత్తంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ తన బలమైన వ్యాపార విస్తరణతో ఇతర భారతీయ కంపెనీలను గణనీయంగా అధిగమించి, లాభాల్లో కొత్త రికార్డును నెలకొల్పింది.

# తండ్రి మాటతో రూటు మార్చిన కావ్యపాప బ్రహ్మాస్త్రం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్(ఞూ 2026)లో భాగంగా గురువారం కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు మొదలైంది. ఈ మ్యాచ్ ద్వారా మధ్యప్రదేశ్‌కు చెందిన 23 ఏళ్ల శివాంగ్ కుమార్ ప్రతిష్టాత్మకమైన ఐపీఎల్ బరిలోకి దిగాడు. గత వేలంలో సన్‌రైజర్స్ యాజమాన్యం ఈ యువ ఆల్ రౌండర్‌ను అతని కనీస ధర రూ. 30 లక్షలకు సొంతం చేసుకుంది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన శివాంగ్, ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు.

అత్యల్ప మ్యాచ్‌ల్లోనే అద్భుత ప్రతిభ..శివాంగ్ కుమార్ కెరీర్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఇప్పటివరకు దేశవాళీ క్రికెట్‌లో కేవలం ఏడు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఇందులో నాలుగు టీ20లు, మూడు లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఉన్నాయి. తక్కువ అవకాశాలు వచ్చినప్పటికీ, తనేంటో నిరూపించుకోవడంలో శివాంగ్ సఫలమయ్యాడు. ఈ ఏడాది జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక వంటి బలమైన జట్టుపై 45 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బీహార్‌పై 25 పరుగులకే 3 వికెట్లు తీసి తన బౌలింగ్ పదును చూపించాడు. బ్యాటింగ్‌లోనూ సత్తా..శివాంగ్ కేవలం బౌలర్ మాత్రమే కాదు, అవసరమైనప్పుడు బ్యాట్‌తోనూ రాణించగల సత్తా ఉన్న ఆటగాడు. 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో జార్ఖండ్ జట్టుపై కేవలం 69 బంతుల్లోనే 67 పరుగులు చేసి తనలోని బ్యాటింగ్ నైపుణ్యాన్ని బయటపెట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి జట్టులో ఇలాంటి యువ ఆల్ రౌండర్ ఉండటం జట్టు సమతూకానికి ఎంతో కీలకం కానుంది. లోయర్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు సాధించడంలో శివాంగ్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. తండ్రి సలహాతో మారిన కెరీర్..మధ్యప్రదేశ్‌లోని రేవా ప్రాంతానికి చెందిన శివాంగ్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. రైల్వే శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్న తన తండ్రి పర్యవేక్షణలోనే శివాంగ్ క్రికెట్ పాఠాలు నేర్చుకున్నాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, శివాంగ్ మొదట కుడిచేతి వాటం బౌలర్‌గా కెరీర్ ప్రారంభించాడు. అయితే, తన తండ్రి ఇచ్చిన సలహా మేరకు ఎడమచేతి వాటం రిస్ట్ స్పిన్నర్‌గా మారాడు. నేడు అదే శైలి అతనికి ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై అవకాశం కల్పించింది. ఒక లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ లభించడం ఏ జట్టుకైనా అదనపు బలమే. మరి ఈ సీజన్‌లో శివాంగ్ తన స్పిన్ మాయాజాలంతో ఎన్ని వికెట్లు తీస్తాడో వేచి చూడాలి.

# పాతదా? కొత్తదా? ఏ పన్ను విధానం ఉద్యోగులకు లాభం?




2026-27 కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభంతో జీతభత్యాలు పొందే లక్షలాది మంది మరోసారి ఒక కీలక నిర్ణయం ముందు నిలిచారు. పాత పన్ను విధానాన్ని ఎంచుకోవాలా? లేక కొత్త పన్ను విధానాన్ని తీసుకోవాలా? తక్కువ రేట్లు, సరళమైన నిర్మాణంతో కొత్త విధానం ఆకర్షణీయంగా కనిపిస్తుండగా, మినహాయింపుల ప్రయోజనాలతో పాత విధానం ఇంకా పోటీగా నిలుస్తోంది. కొత్త పన్ను విధానం గత కొన్నేళ్లుగా వేగంగా ప్రాచుర్యం పొందుతోంది. ముఖ్యంగా రూ.12 లక్షల వరకు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయంపై పన్ను మినహాయింపు ఉండడం, అదనంగా జీతభత్యాల వారికి రూ.75,000 ప్రామాణిక తగ్గింపు లభించడం దీనికి ప్రధాన కారణాలు. ఈ కలయికతో రతీసుకోవాలా? తక్కువ రేట్లు, సరళమైన నిర్మాణంతో కొత్త విధానం ౣ.12.75 లక్షల వరకు జీతాలపై పన్ను భారం పూర్తిగా సున్నాకి చేరే అవకాశం ఉంది.

అలాగే భోజన వోచర్లు, కంపెనీ కారు ప్రయోజనాలు, రూ.15,000 వరకు బహుమతులు, చీూలో యజమాని వాటాలు వంటి ప్రయోజనాలు కూడా ఇందులో చేర్చారు. గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కుటుంబ పెన్షన్‌లకు కూడా నిర్దిష్ట పరిమితుల వరకు మినహాయింపులు ఉన్నాయి. అయితే పాత పన్ను విధానం ఇంకా చాలామందికి ప్రయోజనకరంగా ఉంది. రూ.5 లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు, రూ.50,000 ప్రామాణిక తగ్గింపు అందుబాటులో ఉండగా, ముఖ్యంగా విభిన్న మినహాయింపులు దీనిని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. హెచ్‌ఆర్‌ఏ (ఎ=ూ), గృహ రుణ వడ్డీపై రూ.2 లక్షల వరకు తగ్గింపు, సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల పెట్టుబడులు, ఆరోగ్య బీమా ప్రీమియంలు, విద్యా రుణ వడ్డీ, విరాళాలపై మినహాయింపులు వంటి ప్రయోజనాలు పాత విధానంలో అందుబాటులో ఉన్నాయి. ఇటీవల పిల్లల విద్య, హాస్టల్ ఖర్చులపై కూడా మెరుగైన తగ్గింపులు జోడించారు.

పన్ను నిపుణులు సూచిస్తున్నదేమిటంటే, ఏ విధానాన్ని ఎంచుకునే ముందు రెండు విధానాల కింద మీ పన్ను బాధ్యతను లెక్కించి పోల్చుకోవడం అవసరం. ఎక్కువగా పెట్టుబడులు పెట్టని వారు లేదా మినహాయింపులను పూర్తిగా వినియోగించుకోలేని వారు కొత్త విధానాన్ని ఎంచుకుంటే ప్రయోజనం ఉంటుంది. అయితే అన్ని తగ్గింపులను సద్వినియోగం చేసుకునే వారు పాత విధానంలో ఎక్కువ ఆదా పొందే అవకాశం ఉంది. మొత్తంగా సరైన ఎంపిక వ్యక్తిగత ఆదాయం, ఖర్చులు, పెట్టుబడులపై ఆధారపడి ఉంటుంది. తొందరపాటు నిర్ణయం కాకుండా, లెక్కలు వేసుకుని తీసుకున్న నిర్ణయమే మీకు నిజమైన ఆదాను అందిస్తుంది.

## అసలే డేంజరస్ టీం.. ఎంట్రీ ఇచ్చిన మరో తోపు ప్లేయర్.



ఐపీఎల్ 2026 సీజన్ ఎనిమిదో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ కోసం కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఇప్పటికే ఢిల్లీ చేరుకుని జట్టు శిబిరంలో చేరినట్లు సమాచారం. గత మ్యాచ్‌లో కోల్‌కతాపై ముంబై గెలిచినప్పటికీ, బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా మినహా మిగిలిన బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఈ నేపథ్యంలో శాంట్నర్ రాక హార్దిక్ పాండ్యా సేనకు కొండంత అండగా మారనుంది. అల్లా మహమ్మద్ గజన్‌ఫర్ స్థానంలో మార్పు..?

కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ మిస్టరీ స్పిన్నర్ అల్లా మహమ్మద్ గజన్‌ఫర్ తీవ్రంగా నిరాశపరిచారు. తన నాలుగు ఓవర్ల కోటాలో ఒక్క వికెట్ కూడా తీయకుండా ఏకంగా 51 పరుగులు ఇచ్చాడు. దీంతో ఢిల్లీతో జరిగే మ్యాచ్‌లో గజన్‌ఫర్ స్థానంలో శాంట్నర్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. శాంట్నర్ జట్టులోకి వస్తే స్పిన్ విభాగం పటిష్టమవ్వడమే కాకుండా, బ్యాటింగ్ లోనూ లోయర్ ఆర్డర్‌లో జట్టుకు లోతు పెరుగుతుంది. అద్భుతమైన ఫామ్‌లో కివీస్ కెప్టెన్..మిచెల్ శాంట్నర్ ప్రస్తుత ఫామ్ ముంబై జట్టుకు ప్రధాన బలం. టీ20 క్రికెట్‌లో పొదుపుగా బౌలింగ్ చేయడంలో ఆయన దిట్ట. 2020 నుంచి ఇప్పటివరకు ప్రతి ఏటా ఆయన ఎకానమీ రేటు ఎనిమిది కంటే తక్కువగా ఉండటం విశేషం. 138 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌ల్లో 142 వికెట్లు తీసిన అనుభవం ఆయనకు ఉంది. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో కూడా శాంట్నర్ కేవలం 6.57 ఎకానమీతో అద్భుతంగా బౌలింగ్ చేశారు.

ముంబై జట్టులో శాంట్నర్ ప్రస్థానం.. గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడిన శాంట్నర్, అక్కడ తక్కువ అవకాశాలు పొందే వారు. అయితే ఐపీఎల్ 2025 వేలంలో ముంబై ఇండియన్స్ ఆయనను 2 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. 2025 సీజన్‌లో ముంబై తరపున 13 మ్యాచ్‌లు ఆడిన ఆయన 10 వికెట్లు తీసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం 34 ఏళ్ల ఉన్న శాంట్నర్, తన అనుభవంతో ఢిల్లీ పిచ్‌పై ముంబైకి విజయాన్ని అందిస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. మరో విదేశీ ఆట గాడు జాక్స్ త్వరలోనే జట్టుతో చేరాల్సి ఉంది.

# ఇంటర్నెట్ సేవల్లో కొత్త శకం.. ఆ రాష్ట్ర ప్రభుత్వంతో స్పేస్ ఎక్స్ ఒప్పందం!




ఇండియాలో డిజిటల్ అంతరాన్ని తగ్గించే దిశగా ఒక కీలక పరిణామంగా, స్పేస్ ఎక్స్ కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ విభాగం స్టార్‌లింక్, మేఘాలయ ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని కొండలు, లోయలు వంటి భౌగోళికంగా క్లిష్ట ప్రాంతాల్లో శాటిలైట్ ఆధారిత హైస్పీడ్ ఇంటర్నెట్ అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సంప్రదాయ టెలికాం నెట్‌వర్క్‌లు చేరుకోలేని ప్రాంతాల్లో ఫైబర్ ఏర్పాటు ఖరీదైనదిగా, సాంకేతికంగా క్లిష్టంగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రాముఖ్యత సంతరించుకుంది. మేఘాలయలో ఇప్పటివరకు ఇంటర్నెట్ కనెక్టివిటీ స్థిరంగా లేకపోవడం విద్య, ఆరోగ్య రంగాలపై ప్రతికూల ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో స్టార్‌లింక్ సేవలతో గ్రామీణ పాఠశాలలకు స్థిరమైన ఆన్‌లైన్ విద్యా సదుపాయం అందే అవకాశం ఉంది. అలాగే కొండప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాలు టెలిమెడిసిన్, డిజిటల్ రికార్డుల వినియోగాన్ని మెరుగుపరుచుకోగలవు. విపత్తు పరిస్థితుల్లో కూడా కమ్యూనికేషన్ నిలిచిపోకుండా ఉండటం వల్ల రక్షణ చర్యలు వేగవంతం కావచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ అభివృద్ధికి తోడ్పడే మరో అంశం, స్టార్‌లింక్‌కు ×చీ-ూూాజవ నుంచి భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహించేందుకు లైసెన్స్ లభించడం. దీంతో రాబోయే ఐదేళ్ల పాటు సంస్థ తన ఉపగ్రహ సేవలను చట్టబద్ధంగా అందించగలదు. ముంబైలో ఇప్పటికే సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా సేవల సామర్థ్యాన్ని కూడా నిరూపించింది. భారత మార్కెట్‌పై దృష్టి పెట్టిన స్టార్‌లింక్, బెంగళూరులో కార్యాలయం ఏర్పాటు చేసి నియామక ప్రక్రియను యి. వంటి అంశాలపై ఈ సంస్థల నిర్ణయాలు కీలకం కానున్నాయి. ధరల విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. గతంలో లీకైన వివరాలు తాత్కాలికమని కంపెనీ పేర్కొన్నప్పటికీ, తుది ధరలు నియంత్రణ సంస్థల అనుమతుల తర్వాతే వెల్లడవుతాయి. మొత్తంగా స్టార్‌లింక్ ప్రవేశం భారతదేశంలో కనెక్టివిటీ రంగంలో ఒక విప్లవాత్మక మార్పుకు నాంది పలుకుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.



# ఆ సినిమా మిస్ చేసుకున్నందుకు చాలా బాధపడ్డా..!

నటుడు రాజశేఖర్ ఒకానొక సమయంలో హీరోగా రాణించారు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు రాజశేఖర్. ఇక ఇప్పుడు రూట్ మార్చి సహాయక పాత్రలు చేయడానికి రెడీ అవుతున్నారు. ఆ మధ్య నితిన్ సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఆ సినిమా పెద్దగా ఆడలేదు.. ఇక రీసెంట్ గా శర్వానంద్ నటించిన బైకర్ సినిమాలో హారో తండ్రి పాత్రలో మెప్పించారు ఈ సినిమా మంచివిజయాన్ని అందుకున్నారు. అయితే రాజశేఖర్ తన కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలను మిస్ అయ్యాను అని తెలిపారు. నటుడు రాజశేఖర్ తన కెరీర్, వ్యక్తిగత జీవితంలోని కొన్ని ముఖ్యమైన అంశాలపై ఓ ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు. తన బహిరంగ స్వభావం, రెమ్యూనరేషన్ విధానం, నత్తి సమస్య, అలాగే తన చిత్రాలకు సాయికుమార్ డబ్బింగ్ చెప్పిన వైనం వంటి విషయాలను పంచుకున్నారు. రాజశేఖర్ తనను తాను ఒక చిన్న పిల్లాడిలాగే భావిస్తానని, ఓపెన్ గా మాట్లాడటం వల్ల అప్పుడప్పుడు సమస్యలు ఎదురవుతాయని అన్నారు.గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్‌లో పలు విజయవంతమైన చిత్రాలను వదులుకున్నట్లు తెలిపారు. ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని పంచుకున్నారు.చిరంజీవి నటించిన ఠాగూర్, వెంకటేష్ నటించిన చంటి, అలాగే జెంటిల్మాన్ వంటి భారీ విజయాలు సాధించిన సినిమాలను తాను మిస్ చేసుకున్నానని ఆయన పేర్కొన్నారు. తాను వదులుకున్న సినిమాలలో ఏవి హిట్ అయ్యాయన్న ప్రశ్నకు సమాధానంగా, చాలా సినిమాలు ఉన్నాయని రాజశేఖర్ తెలిపారు. కొన్ని కారణాల వల్ల తాను ఆ సినిమాలను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ముఖ్యంగా చంటి సినిమా గురించి వివరిస్తూ, మొదట తాను ఆ సినిమాను చూడాలనుకున్నానని, మరుసటి రోజు ఉదయం చెన్నై నుంచి హైదరాబాద్ రావాలని అనుకున్నానని తెలిపారు.అయితే, దర్శకుడు వాసు తనకు అంతగా సూట్ అవ్వకపోవచ్చని ఎవరో చెప్పడంతో పాటు, ఉదయాన్నే షూటింగ్ ఉండటంతో తాను ఆ సినిమా చూడకుండానే వచ్చేశానని వివరించారు. తర్వాత వెంకటేష్ నటించిన చంటి సినిమా చూసినప్పుడు చాలా పశ్చాత్తాపపడ్డానని రాజశేఖర్ అన్నారు. ఆ సినిమాను తాను చూసి ఉంటే, వదులుకునేవాడిని కాదని, దాన్ని కొనుగోలు చేయడానికి పోటీ పడేవాడినని ఆయన తెలిపారు. ఇక ఇప్పుడు సోలో హీరోగా సినిమాలు చేస్తూనే సహాయక పాత్రలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను అని ఇటీవలే తెలిపారు రాజశేఖర్.



# జీవితంలో ఆయనను మర్చిపోలేను

నటుడు రవి తేజ ఒక రేపిడ్ ఫైర్ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తాను చేయాలని కోరుకున్న పాటల గురించి ప్రస్తావిస్తూ, అభిలాషలోని "యురేకా సకమిక", డాన్ చిత్రంలోని "కై కై పనస" పాటలను పేర్కొన్నారు. తన డిక్షనరీలో బోరింగ్ అనే పదానికి స్థానం లేదని, తనతో తాను సమయం గడపడానికే ఇష్టపడతానని రవి తేజ తెలిపారు. ఎవ చేయడం సహజమని, అయితే ఒకే తప్పును పదేపదే చేయకూడదని ఆయన సూచించారు.తన కెరీర్‌లో మర్చిపోలేని ఐదు చిత్రాలుగా "విక్రమార్కుడు", "ఇడియట్‌ను వైట్ల ప్రత్యేక హాస్యం, పూరి జగన్నాథ్ అద్భుతమైన క్యారెక్టరైజేషన్ ("ఇడియట్" వంటివి), వంశీ బాలాదిత్య (మేమిద్దరం ఇష్టపడ్డాం) సినిమా సంగీతపరంగా తనకెంతో నచ్చాయని పేర్కొన్నారు. "విక్రమార్కుడు" షూటింగ్‌లో మహిళలను కొట్టే సన్నివేశంలో ఎస్.ఎస్. రాజమౌళి కట్ చెప్పడం మర్చిపోయి, మొత్తం యూనిట్‌తో కలిసి తన నటనను చూసి పకపకా నవ్వడం తనకు లభించిన అత్యుత్తమ అవార్డు అని అన్నారు. తన కెరీర్‌లో మర్చిపోలేని ఐదు చిత్రాలుగా "విక్రమార్కుడు", "ఇడియట్", "కిక్", "ఆటోగ్రాఫ్"లను రవి తేజ ప్రస్తావించారు. దర్శకులు తన కెరీర్‌పై చూపిన ప్రభావాన్ని వివరిస్తూ, ఎస్.ఎస్. రాజమౌళి తనను తదుపరి స్థాయికి తీసుకెళ్లారని అన్నారు. శ్రీను వైట్ల ప్రత్యేక హాస్యం, పూరి జగన్నాథ్ అద్భుతమైన క్యారెక్టరైజేషన్ ("ఇడియట్" వంటివి), వంశీ బాలాదిత్య (మేమిద్దరం ఇష్టపడ్డాం) సినిమా సంగీతపరంగా తనకెంతో నచ్చాయని పేర్కొన్నారు. "విక్రమార్కుడు" షూటింగ్‌లో మహిళలను కొట్టే సన్నివేశంలో ఎస్.ఎస్. రాజమౌళి కట్ చెప్పడం మర్చిపోయి, మొత్తం యూనిట్‌తో కలిసి తన నటనను చూసి పకపకా నవ్వడం తనకు లభించిన అత్యుత్తమ అవార్డు అని అన్నారు.తన కెరీర్‌లో అత్యధిక టేక్‌లు తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని, జగపతి బాబుతో కలిసి ఒక సన్నివేశానికి 36 టేక్‌లు, ధమాకా సినిమాలో ఒక సాధారణ కార్ దిగే షాట్‌కు 20 టేక్‌లు తీసుకోవడం వల్ల తనకు యాక్టింగ్ రాదేమో అన్న సందేహం కలిగిందని పంచుకున్నారు. భవిష్యత్తులో సినిమా నిర్మాణం చేపడతానని, అయితే తెరపై కాకుండా దర్శకుడిగా ఉండటానికి మొగ్గు చూపుతానని ఆయన తెలిపారు. అలాగే తన జీవితంలో డైరెక్టర్ రాజమౌళితో ఉన్న అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. తన కెరీర్‌లో

# వామ్మో.. ఆ సినిమాకు సీక్వెలా.



సౌత్ ఇండస్ట్రీలో పలు చిత్రాలు ప్రేక్షకుల మదిలో ఎప్పటికీ నిలిచిపోతాయి. కొన్ని చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మొదట్లో డిజాస్టర్ సాధించినప్పటికీ.. ఆ తర్వాత నెమ్మదిగా కల్ట్ క్లాసిక్ హిట్ మూవీస్ గా నిలిచాయి. అలాగే ఆ చిత్రాలకు ఇప్పుడు సీక్వెల్స్ తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా ఓ హీరోయిన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.

సెల్వరాఘవన్ దర్శకత్వంలో కార్తి, రీమాసేన్, ఆండ్రియా ప్రధాన పాత్రల్లో వచ్చిన 'యుగానికి ఒక్కడు' (తమిళంలో ఆయిరత్తిల్ ఒరువన్) చిత్రం అప్పట్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్ ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోయినా.. ఆ తర్వాత ఒక కల్ట్ క్లాసిక్ హోదాను సంపాదించుకుంది. సెల్వరాఘవన్ దర్శకత్వంలో కార్తి, రీమాసేన్, ఆండ్రియా ప్రధాన పాత్రల్లో వచ్చిన 'యుగానికి ఒక్కడు' (తమిళంలో ఆయిరత్తిల్ ఒరువన్) చిత్రం అప్పట్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్ ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోయినా.. ఆ తర్వాత ఒక కల్ట్ క్లాసిక్ హోదాను సంపాదించుకుంది.ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు సెల్వరాఘవన్, ధనుష్ హీరోగా 'యుగానికి ఒక్కడు-2'ను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, ఈ సీక్వెల్ గురించి తాజాగా హీరోయిన్ ఆండ్రియా జెర్మియా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు సెల్వరాఘవన్, ధనుష్ హీరోగా 'యుగానికి ఒక్కడు-2'ను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, ఈ సీక్వెల్ గురించి తాజాగా హీరోయిన్ ఆండ్రియా జెర్మియా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.మొదటి భాగంలో కీలకమైన 'లావణ్య' పాత్రలో నటించిన ఆండ్రియా, రెండో భాగంలో కూడా కనిపిస్తుందని అందరూ భావించారు. కానీ ఆమె స్పందన మాత్రం భిన్నంగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దీనిపై స్పందిస్తూ.. ఆ సీక్వెల్‌లో తాను ఉండే అవకాశం లేదని ఆమె స్పష్టం చేశారు. మొదటి భాగంలో కీలకమైన 'లావణ్య' పాత్రలో నటించిన ఆండ్రియా, రెండో భాగంలో కూడా కనిపిస్తుందని అందరూ భావించారు. కానీ ఆమె స్పందన మాత్రం భిన్నంగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దీనిపై స్పందిస్తూ.. ఆ సీక్వెల్‌లో తాను ఉండే అవకాశం లేదని ఆమె స్పష్టం ఎడారుల్లో షూటింగ్ చేయడం చాలా శారీరక శ్రమతో కూడుకున్న పని. ఆ సినిమా కోసం నేను చాలా కష్టపడ్డాను. అయితే ఇప్పుడు మళ్ళీ అదే రిస్క్ తీసుకోవడానికి నేను సిద్ధంగా లేను. పైగా మొదటి భాగం వచ్చి చాలా కాలం అయ్యింది, ఇప్పుడు నా వయస్సు కూడా పెరిగింది. అందుకే సీక్వెల్‌లో నేను ఉండకపోవడమే మంచిదని భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. కేవలం పాత్ర నిడివి కోసమో లేదా గతంలో చేసిన గుర్తింపు కోసమో మళ్ళీ అవే కష్టాలు పడటం తనకు ఇష్టం లేదని ఆమె కుండబద్దలు కొట్టారు. ఆండ్రియా చేసిన ఈ వ్యాఖ్యలు విన్న అభిమానులు కొంత నిరాశకు గురవుతున్నారు. ఒకవేళ ఆండ్రియా లేకపోతే, మొదటి భాగంలోని ఆ ఇంటెన్సిటీ మళ్ళీ కనిపిస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా, ఈ సీక్వెల్ ధనుష్‌తో భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని, అది ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం పాత్ర నిడివి కోసమో లేదా గతంలో చేసిన గుర్తింపు కోసమో మళ్ళీ అవే కష్టాలు పడటం తనకు ఇష్టం లేదని ఆమె కుండబద్దలు కొట్టారు. ఆండ్రియా చేసిన ఈ వ్యాఖ్యలు విన్న అభిమానులు కొంత నిరాశకు గురవుతున్నారు. ఒకవేళ ఆండ్రియా లేకపోతే, మొదటి భాగంలోని ఆ ఇంటెన్సిటీ మళ్ళీ కనిపిస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



# జానీ సినిమా హిట్టై ఉంటే నేను చేసే పని అదే..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి తెలిసిందే. ముఖ్యంగా ఆయన సినిమాలకు ఉండే ఫాలోయింగ్ చెప్పక్కర్లేదు. బద్రి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న పవన్.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. తొలి ప్రేమ, తమ్ముడు, ఖుషి వంటి చిత్రాలతో నటుడిగా తనదైన ముద్ర వేశారు. చిరంజీవి సోదరుడిగా వెండితెరకు పరిచయమైన పవన్.. తన నటనతో.. మేనరిజంతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఎన్నో సవాళ్లు, విమర్శలను ఎదుర్కొని తన నటనతో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పవన్ దర్శకత్వం వహించిన సినిమా జానీ. అప్పట్లో ఈ సినిమా ఓ సంచలనం అనే చెప్పాలి. అప్పటివరకు తాను నటించిన సినిమాల్లో కేవలం యాక్షన్ సీక్వెన్స్ మార్షల్ ఆర్ట్స్ మాత్రమే చేసిని పవన్.. జానీ సినిమా కోసం లాస్ ఏంజిల్స్, జపాన్ వెళ్లి మరిన్ని మెళకువలు నేర్చుకున్నారు.అప్పటికే యూత్ లో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న పవన్ మేకోవర్ చూసి ఫ్యాన్స్ షాకయ్యారు. ముఖ్యంగా జానీ సినిమా సమయంలో పవన్ స్టైల్, కర్చీఫ్, బనియన్స్ తెగ ట్రెండ్ అయ్యాయి. అలాగే ఈ సినిమా విడుదలకు ముందే విడుదలైన పాటలు మూవీపై అంచనాలు క్రియేట్ చేశాయి. 250కి పైగా ప్రింట్స్ తో 2003 ఏప్రిల్ 25న విడుదలైంది ఈ మూవీ. ఎన్నో అంచనాలతో థియేటర్లలోకి అడుగుపెట్టిన అభిమానులు ఒక్కసారిగా షాకయ్యారు. ఎందుకంటే ఖుషి, బద్రి సినిమాల్లో చూసిన పవన్ లుక్స్ ఆ సినిమాలో కనిపించలేదు. పూర్తిగా బక్క చిక్కిన పవన్ ను ఫ్యాన్స్ తట్టుకోలేకపోయారు.గతంలో ఓ ఇంటర్వ్యూలో పవన్ మాట్లాడుతూ.. "నేను నటించి దర్శకత్వం వహించిన సినిమా ఫ్లాప్ అయ్యింది. సత్యం ఒప్పుకుని తీరాలి. తప్పించుకుని తిరగడానికి వీల్లేదు. క్రియేటివ్ ఫీల్డ్ లో ఫెయిల్యూర్ సహజం. దానికి భయపడకూడదు. ఆ సమయంలో నాకు అన్నయ్య చెప్పిన మాట గుర్తుంది. ఇంకా కష్టపడి ఉంటే బాగుండేది అన్నారు. కష్టపడ్డాను. కానీ అది సరైన దారిలో విధి విధానాలతో కష్టపడలేదేమో అని ఇప్పుడు అనిపిస్తుంది. జానీ సినిమా అవివేకంతో చేయలేదు. నాకు తెలిసి ఆరోజుకు దొరికిన మార్గాన్ని

# కమెడియన్ మహేష్ భార్యను చూశారు..



మహేష్ అచంట అంటే ఎవరికీ తెలియకపోవచ్చు కానీ.. రంగస్థలం మహేష్ అంటే చాలామంది గుర్తుపడతారు. తూర్పు గోదావరి జిల్లా రాజోలుకు చెందిన మహేష్.. సినిమాల్లో కమెడియన్‌గా, కీలక పాత్రల్లో నటిస్తూ.. మంచి యాక్టర్‌గా ముందుకు సాగుతున్నాడు. అయితే నటుడిగా ఎదిగే క్రమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాడు మహేష్. సినిమా ఆఫీసులు ఎంత దూరంలో ఉన్న నడుస్తూ వెళ్లేవాడు. తండ్రి చనిపోయినప్పుడు అతని వద్ద 10 రూపాయలు కూడా లేవు. జబర్దస్త్ షోలో వేషాల కోసం పడిగాపులు కాసేవాడు. షకలక శంకర్.. తొలుత అతడిని జబర్దస్త్ స్టేజ్ ఎక్కించాడు. అలా జబర్దస్త్‌లో కనపడుతూ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు వేశాడు.2017లో దర్శకుడు సుకుమార్ రంగస్థలంలో అవకాశం ఇచ్చిన తర్వాత.. అతడి ఫేట్ మారిపోయింది. ఆ చిత్రంలో చిట్టిబాబు స్నేహితుడిగా నటించి.. విపరీతమైన గుర్తింపు పొందాడు. మహేష్ స్కిల్ అందరికీ తెలియడంతో వెనువెంటనే అవకాశాలు వచ్చాయి. శతమానం భవతి, మహానటి చిత్రాలతో నటుడిగా స్థిరపడిపోయాడు.


Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.